Regd. No. M. 760.

# AKASAVANI.

## A MONTHLY MAGAZINE.

EDITORS.

**A. BAPIRAZU.**

AND

**S. SATYANARAYANA MURTY.**

*Vol. I.* OCTOBER *No. 2.*

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ."

విషయసూచిక.

1. [illegible] పత్రికలేయుదురు.
2. [illegible]
3. [illegible]
4. [illegible] (కథ[illegible])
5. [illegible] (నాటకము)
6. మయూరసింహాసనము. (కథ)
7. [illegible] ([illegible])
[illegible]విలాసము. (ప్రహసనము)
పంచాంగం.

PRINTED & PUBLISHED BY V. N. Press RAJAHMUNDRY

చందా సంవత్సరమునకు రు 2—8—0.

సహాయులకు 5—0—0

పోషకులకు 10—0—0.

రాజపోషకులకు వారి యనుగ్రహాధీనము.

ప్రకటనలకు రేట్లు తెలియగోరువారు దీనికి చందాదారులుగ నుండగోరువారు మాకు వ్రాయవలయును.

పత్రికాధిపతులు

ఆకాశవాణి, రాజమండ్రి.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

**Vol. 1.** [illegible] అక్టోబరు. 1912. **No. 2.**

# శాసననిర్మాణసభావర్తలు దేశభాషలో ప్రకటింపబడును

---

[illegible]

రాజులకాలమున స్మృతులని ధర్మశాస్త్రములని సర్వధర్మజ్ఞులగు మహర్షులచేతను మహారాజుల చేతను నిర్మింపఁబడి ఉభయులకు ననుకూలములగు చక్కనికట్టుబాట్లనుగలిగి దేశాభివృద్ధికరములుగ నుండెడివి. నడుమ మహమ్మదీయప్రభుత్వకాలమున నదిపోయి ప్రభుచిత్తమే శాసనముగా నుండుట వచ్చినది. బ్రిటిషుప్రభుత్వమువచ్చినపిదప మరల నీకట్టుబాట్లనేర్పరచుటకై మంచిమార్గమవలంబింపఁబడియెను. ఈకట్టుబాట్లకే ఆంగ్లేయభాషలో ఆక్టులని, కోడ్డులని, రిగ్యులేషనులని రెజల్యూషనులని పేరు. వీనినే మనభాషలో శాసనములని నిబంధనలని తీర్మానములని మనమిపుడు వాడుచున్నాము. ఈశాసనములను నిర్మించుటకై ప్రతిరాష్ట్రమునందును ఒక్కొక్కసభ కలదు. వీనినన్నిటిపైనను హిందూదేశమునకంతకు నొకసభ కలదు. ఈసభలనే శాసననిర్మాణసభలందురు. ఈసభలయందు ప్రభుత్వముతరపున నియమింపఁబడినవారు కొందఱును, ప్రజలచే నెన్నుకొనఁబడినవారు కొందఱును సభ్యులుగ నుందురు. ఈసభలలో రాష్ట్రసభకు రాష్ట్రాధికారి (గవర్నరు) యును హిందూదేశసభకు రాజప్రతినిధి (గవర్నరుజనరలు) యును అధ్యక్షులుగ నుందురు. వీరందఱును గలిసి శాసననిర్మాణకార్యములను జేయుచుందురు. ఈసభలలో జేయఁబడిన శాసనముల ననుసరించియే తక్కినదొరతనమువారియుద్యోగీయులందఱును తమతమయధికారములను చలాయించుచుందురు. ఈసభయే రాజ్యపాలనమునకు మూలము. ఈసభ లెంతచక్కగనున్న, ఎంత వివేకవంతులతోఁ గూడియున్న రాజ్యపాలనమంత చక్కగ నుండు. మనకేమేనిసదుపాయములు జరుగవలెనన్నను, ఏవేని హక్కులుగలుగవలెనన్నను, ఏదేనియభివృద్ధిగలుగవలయునన్నను నీసభలమూలమున జరుగవలయును. కావున మనమెప్పుడును నీసభలనుగూర్చి తెలిసికొనుచు నీసభలయభివృద్ధిని గోరుచుండవలయును. 1909 సంవత్సరమున హిందూదేశపు కార్యదర్శియగు మోర్లేప్రభువు చేసినసంస్కరణల ననుసరించి యీసభలిప్పుడు చాల ప్రజలకుపయోగకరములుగను జయప్రదములుగను నున్నవి. ఈసభలయందు కేవలశాసననిర్మాణమే కాకుండ ప్రజలకుగలుగుచున్నయిక్కట్టులను గూర్చియును కావలసిన సదుపాయములనుగూర్చియు సభ్యులు దొరతనమువారిని ప్రశ్నించి వారివలన ప్రత్యుత్తరము వడయుచుందురు. కావలసినకొన్నితీర్మానముల నాలోచనకుఁ దెచ్చి యంగీకారము వడయుచుందురు. రాజ్యమువలనవచ్చుఆదాయము ఖర్చు లెక్కలు తేల్చి ఆవిషయమున కావలసినమార్పులనుగూర్చి చర్చలు జరుపుచుందురు. కావున తనయభివృద్ధినిగాని తనదేశాభివృద్ధినిగాని రాజకీయవిషయికజ్ఞానాభివృద్ధినిగాని గోరుప్రతిమానవుఁడును నీసభ

లలో నేమిజరుగుచున్నదో తెలిసికొనుచుండవలయును. కాని యిందులకొకప్రతిబంధకమున్నది. ఒక్క శాసనములుదక్క మిగిలినచర్యయంతయును దేశభాషలలో పూర్ణముగ ప్రకటింపఁబడుటలేదు. మనదేశమున నాంగ్లేయభాషావిశారదులు కొలఁదిమంది మాత్రమే కలరు. దొరతనమువారు జిల్లాగేజటులలో శాసనములనుమాత్రమే దేశభాషయందు ప్రకటించుచున్నారు. ఆంగ్లేయభాష రానిసామాన్యప్రజలీసభలయొక్క చర్యలను బూర్ణముగ దెలిసికొనవలెనన్నచో దుర్లభమగుచున్నది. తక్కినదేశభాషలమాటయెట్లున్నను మనయాంధ్రభాషమాత్రము కడుహైన్యావస్థయందుండుటచే నీవిధిని నెరవేర్పజాలకున్నది. దినపత్రికలుగాని అర్ధవారపత్రికలుగాని యిందులేవు. 4, 5 వారపత్రికలున్నవిగాని యీసభాచర్యలను పూర్ణముగ ప్రకటించినచో నెలలకొలదిఁగ నావిషయముచేతనే తమపత్రికయంతయునునిండిపోవునను భయముచే క్లుప్తీకరించి స్వల్పముగ ప్రకటించుచున్నారు. ఈరాజకీయవిషయములను దెలిసికొననిచ్ఛగలవారు చాలమందిలేకపోవుటచే నీప్రకటనకార్యము దేశీయులకు కష్టమగుచున్నది. ప్రజలతోసంబంధించిన యీసభలయందు ఏమిజరుగుచున్నదియు నెఱుఁగఁగోరువారికి తెలుపుటయు, ఇంకనునిట్టి రాజకీయవిద్యను సామాన్యప్రజలలోఁగూడ వ్యాపించునట్లు చేయుటయు పాలకులధర్మములలో నొకటిగానున్నవి. ఈసభాచర్యలు ప్రజలలోనెంతగ వ్యాప్తమయిన నంతగ నన్యోన్యానురాగవిశ్వాసములేర్పడి ప్రజలును, రాజ్యమును అంతగ నభివృద్ధినొందును. అందుచే గేజటులయందీసభాచర్యలను దేశభాషలలో ప్రకటించి సులభమగుచందాధనమునకు ప్రజలకందించుట దొరతనమువారికి ధర్మము. 1912 సంవత్సరం మేయినెలలో జరిగిన మదరాసుశాసననిర్మాణసభలో గౌ॥ కేశవపిళ్ళగారు ఈవిషయమునే దొరతనమువారియాలోచనకుఁ దెచ్చి ప్రశ్నోత్తరసందర్భమునను తీర్మానములను చర్చించునప్పుడును సభ్యులుచేయుఉపన్యాసములను విడిచిపెట్టి మిగిలినచర్యలను చెన్నపట్టణమున దొరతనమువారిచే ప్రకటింపఁబడుగేజటులయందు ప్రకటించునట్లనుగ్రహింపవలయునను నొకతీర్మానము నుపాదించుచు నిట్లుచెప్పిరి.

తమచేనెన్నుకొనఁబడిన సభ్యులీసభలో నేమిచెప్పుచున్నారో ప్రభువులతరపుననున్నసభ్యులేమిచెప్పుచున్నారో, యేవిషయములనుగూర్చి ప్రశ్నోత్తరములు జరుగుచున్నవో మొదలగువిషయములను దెలిసికొన ప్రజలిచ్ఛయించుచుందురనియు, వార్తాపత్రికాపాఠకులలో కొందరీవిషయమును దెలిసికొనుటయందిచ్ఛలేనివారగుటచే నవి యీవిష

యముల నంతగ ప్రకటించుటలేదనియు, గెజటునందుచర్యలను ప్రకటించినచో రాజకీయ జ్ఞానమభివృద్ధిచెంది దొరతనమువారు చెప్పెడిసంగతులను సభ్యులుచెప్పెడిసంగతులను గ్రహించి ప్రజలు తమకష్టసుఖములను దొరతనమువారికి విన్నవించుటయు, వారివలన మేలునుబడసి వారికిఁదోడ్పడుచు భక్తివిశ్వాసములతో నుండుటయు సంభవించునని ప్రస్తుతమింతమాత్రమనుగ్రహించినచో పిదప నవసరమునుబట్టి సభ్యులొనర్చెడియుపన్యాసములనుగూడ ప్రకటింప నుత్తరువుల నీయవచ్చుననియు మొదలగుసంగతుల నుపన్యసించిరి.

పిదప గౌ॥ గాదె రాఘవరావుపంతులుగారు ఈసభలోజరుగుచర్యలును తీర్మానములును నిజముగాప్రజలసొత్తుగావున నదివారు తెలిసికొనుటకు హక్కుకలిగియున్నారను మొదలగువిషయముల నుపన్యసించి తీర్మానమును బలపరచిరి.

అనంతరము గౌ॥ మోచర్ల రామచంద్రరావుపంతులుగారు ఈసభాచర్యలను చెన్నపట్టణమున దొరతనమువారిచే ప్రకటింపఁబడుచున్న గెజటునందుకంటె జిల్లాగెజటులయందు ప్రకటించుట మంచిదనియు, ఆదాయవ్యయసంబధమయిన చర్యలుకూడ ప్రకటింపబడవలెననియు మొదలగు కొన్నిసవరణలను ఆలోచనలోనికిఁ దెచ్చుచు నొక తీర్మానము నుపపాదించుచు నిట్లుచెప్పిరి.

జిల్లాగెజటులకు సాలునకు రు 1-0-0 వంతున చందానిచ్చువారు 12,565 గురును రు 2-0-0 లువంతునచందానొసఁగువారు 5,180గురును గలరనియు, చెన్నపట్టణమున ప్రచురింపఁబడు ఫోర్టుసెంటుగెజటుని॥ సాలునకిరువదియెనిమిదివేల రూపాయిలు ఖర్చుపడుచున్నదనియు, అందులకై రు12000లు జమకాబడుచున్నదనియు, జిల్లాగెజటులకగు వ్యయము రు53,025లకు రు22,000లుజమ వచ్చుచున్నదనియు, సవరణతీర్మానము నంగీకరించినయెడల సాలునకు 250 పేజీలు అదనముగాభాషాంతీకరణముఁజేయించి ముద్రింపించి ప్రకటింపించవలసివచ్చుననియు అందునకు ఇంచుమించుగ పదునేనువేల రూపాయిలదనముగా వ్యయమగుననియు, దొరతనమువారికిది సరిపడనిచో నెప్పుడైనను మానివేయవచ్చుననియు ప్రస్తుతమీతీర్మానము నంగీకరింపుడనియు, గోరుచు చాలదూరముపన్యసించిరి.

తరువాత గౌ॥రావుబహదూరు కృష్ణస్వామిఅయ్యంగారు శ్రీ రామచంద్రరావుపంతులుగారి సవరణతీర్మానమును బలపరచిరి.

పిమ్మట గౌరవనీయులగు స్టూయార్టుదొరగారు దొరతనమువారితరఫున నీతీర్మానము నంగీకరింపవలనుపడదని యభ్యంతరముచేయుచు ననేక విషయముల నుపన్యసించిరి.

వారుచెప్పినదానిలో ముఖ్యమయినవిషయములివి. మొదటిది:—శాసనసభాచర్యలను తెలిసికొను ప్రజలకంతగానిచ్ఛలేదనుట. వార్తాపత్రికలుచదువువారల కీవిషయములను తెలిసికొననిచ్ఛలేదని కేశవపిళ్లగారు చెప్పియున్నారనియు, వార్తాపత్రికాపాఠకులకే దీనియందభిలాషలేనప్పుడు మరియెవ్వరికివిషయములయం దిష్టపడుదురో తెలియకున్న దనియు, రామచంద్రరావుపంతులుగారు చెప్పినట్లు, అవసరమున్నయెడల వార్తాపత్రికలే తప్పక యీచర్యలనుప్రకటించుచుండుననియు, ఫోర్టుసెంటుజార్జిగేజటునందు దేశభాషలలో ప్రకటించుచున్న 3-4 భాగములకు చందాదారులు చాలతక్కువగానున్నారనియు, 3వ భాగమునకు చందాదారులగు 28 వురిలో 2 గురు ప్లీడరులనియు 4వ భాగమునకు చందాదారులగు 33రిలో 25గురుప్లీడర్లనియు అందుచేప్రస్తుతమీసభాచర్యలను దేశభాషలలో ప్రకటింపనవసరములేదనిరి.

రెండవది:—ఇందులకగువ్యయమునకు రామచంద్రరావుపంతులుగారుచెప్పినమొత్తము చాలదనుట. ఈసభాచర్యలను ప్రకటించునెడల ఒకటిరెండుభాషలు గాక 5-6 భాషలుండుటచే ఖర్చుయెక్కువగుననియు, ఓఢ్రము, మళయాళము, కన్నడము, హిందూస్తానీ, అరవము, తెనుగు మొత్తమారుభాషలలో ప్రకటింపవలసివచ్చుననియు, నిందుకై ట్రాన్స్లేటర్లను ఎక్కువచేయవలసివచ్చుననియు, ముమ్ముందు క్రమక్రమముగ చిత్తుశాసనములపై సభ్యులయుపన్యాసములుకూడ ప్రకటింపవలయునని కోరఁగలరనియు నిందునకుఁగూడ వ్యయమెక్కువయగుననియు చెప్పిరి.

గా॥ శేషగిరిఅయ్యరుగారు స్టూయార్టుదొరవారియాక్షేపణలకుఁ ప్రత్యుత్తరమిచ్చిరి. అదివరకు ప్రజలీవిషయమునందక్షతగలవారుకాకపోయినను సామాన్యప్రజలలో నిట్టివిద్యనభివృద్ధిచేయుట దొరతనమువారికి న్యాయమనియు, తంజావూరుమండలసభయందును చెన్నపట్టణమండలసభయందును నీవిషయమై యొకతీర్మానమును తీర్మానింప ప్రజలుపట్టుపట్టిరనియు, నిందునుగూర్చి శాసననిర్మాణసభలో తానొకతీర్మానము నుపపాదింతుమనియిప్పుడుచెప్పియున్నామనియు, ఫోర్టుసెంటుజార్జిగేజటుయొక్క 3-4 భాగములు జిల్లాగేజటులయందుకూడ ప్రకటించుచుండుటచే చాలమంది జిల్లాగేజటులను తెప్పించుకొనుచున్నారనియు అట్టి జిల్లాగేజటులకు చందాదారులుగానున్నవారిసంఖ్యలను తేల్చినరామచంద్రరావుగారిప్రశ్నకు స్టూయార్టుదొరవారుప్రత్యుత్తరమీయవలెనని యీ అయ్యరుగారు చెప్పిరి.

గౌ॥ దివానుబహదూరుఆదినారాయణయ్యగారు ఈతీర్మానమును మరియొకనాటిసభకు నిలిపియుంచుటకొకతీర్మానమునుపపాదించిరి.

ఈమూడుతీర్మానములనుగూర్చి సభ్యులలోచాల చర్చజరిగెను. మూడుతీర్మానములును సభ్యులయంగీకారమునకై పెట్టఁబడి మూడును నిరాకరింపఁబడిపోయెను.

ఆంధ్రభాషాభిమానులారా! ఈచర్చలవలన దేలినపర్యవసానమేమియో యించుక దిలకించితిరా? అదియేది! మనయాంధ్రులలో చాలభాగము రాజకీయవిషయములను దెలిసికొనుట యందభిరుచిలేని మూఢులముగ నున్నారమనుటయే! ఒకప్పుడు ఆంధ్రదేశము మహదైశ్వర్యముచేఁ దులదూగి దేశమందలిజనులు దివ్యజ్ఞానసంపన్నులై, రాజకార్యనిర్వాహకదురంధరులై కవితావధూటిని తాండవమాడజేసి భాషనభివృద్ధిచేసి ఉద్గ్రంథముల దేశమందువ్యాపింపచేసిన ఆంధ్రులతో నిండియుండెది. అట్టియాంధ్రులసంతతివారమగు మనమిప్పుడు రాజకీయవిషయములందభిరుచి లేనివారమని యనిపించుకొనుచున్నాము. ఇంతకంటె మనకుసిగ్గేమికలదు. ఆంధ్రదేశముయొక్క విస్తీర్ణముజూచినను జనబాహుళ్యముజూచినను మహారాష్ట్రము తో పోల్పదగినదియైయున్నది. మనలో కొంతవరకు ఉభయభాషాపరిచితులును గలరు. కాని విద్యయందును పట్టుదలయందును కార్యనిర్వాహకమందును మాత్రము మహారాష్ట్రముయొక్క కాలిగోటితోనైన పోలఁజాలకున్నాము.

ఇతరదేశములవారీమాటవినిన మనలనేమందురు? ఇఁకనైన మనము తెలివితెచ్చుకొనవలదా? దొరతనమువారు మనసభ్యులుకోరినవానియెడల నిరాదరణమూపినారు. మనశక్తికొలఁదిగ మనంతటమనమేయీజ్ఞానాభివృద్ధికై పాటుపడవలయును. ప్రయత్నింపవలయును. సంపాదింపవలయును. జిల్లాగెజటులయందీవిషయములను ప్రకటింపగాదనియు, వానినివార్తాపత్రికలకే విడిచిపెట్టవలయుననియు కొందరు పత్రికాధిపతులనుచున్నారు. మనదేశముయొక్క ప్రస్తుతపుస్థితిననుసరించి వారియభిప్రాయముతో మేమేకీభవింపఁజాలము. అయినను దొరతనమువారు నిరాకరించుటచే యెట్లును, నాభారము పత్రికాధిపతులమీదనే పడినది. కావున పత్రికాధిపతులందఱు నీవిషయమున శక్తికొలఁది తమవిధిని నెరవేర్చుదురుగాక! మనయాంధ్రదేశమున మాసమునకొకమారు పుస్తకరూపమున ప్రత్యేకమీసభాచర్యలను ప్రకటించుఒకమాసపత్రికముఖ్యావసరము! ముఖ్యావసరము!! దొరతనమువారనినట్లే చందాదారులు విస్తారము రారని యనుకొనువారీకార్యమును నిర్వహింపఁజాలరు. దేశమున నెమ్మదిగ రాజకీయవిద్యను వ్యాపింపఁజేయవలయుననునభిలాషగలదేశాభిమానులు, స్వార్థత్యాగులు శ్రమకోర్చి యోర్పుతోపని చేయువారు, కావలసియున్నది. ఓదేశాభిమానులారా! ఈభారము మీపైనున్నది. మీరేమనియెదరు? చేసిచూపవలయునుగాని ఏమనినను లాభములేదు.

ఆ కా శ వా ణి

# మన్మథ నిరసనము.

సీ॥ నిరపరాధులకెల్ల నరియౌచు వారిపై చివ్వబూనఁగఁ గాలుఁ ద్రిప్పెనెవఁడు
చెఱకువింటినిబూని తెఱమగవిటులపై బుష్పటమ్ముల నేయఁబోవునెవఁడు
పుప్పొడిమందును బోసి తుమ్మెదగుండ్ల కల్వతూటితుపాకిఁ గాల్చునెవఁడు
పార్వతీనాథుని ఫాలలోచనశక్తి నతను నామము భువి నందెనెవఁడు
తే॥ గీ॥ తాపసులపాలిటికిఁ బెద్దదయ్యమెవఁడు
జారతతులకుసంతాప కారియెవఁడు
యౌవనాటవిఁ గాల్చెడు నగ్నియెవఁడు
అట్టి మరునెన్న నేల ననవసరముగ॥

చ॥ అనుఁడవయ్యు జారుల భయాకులచిత్తులఁ జేసినారల
న్వేఁకలకుఁ బాలుచేసెదవు నీకుశరీరమెయ్యుండెనేనిసం
తతమును వారిమంగలమునందిడి వేల్పకయుందువే! యుమా
సతిపతి దేహహీనునిగ సల్పుటచే మనఁజాలిరువ్వలో.

సీ॥ మీగడ, పాల్, జున్ను మిసిమిముద్దలదొంగ యైదెచ్చినహరి నీయయ్యగాఁడె
పుట్టినిల్లునురోసి మెట్టినిల్లునుబాసి చరియించులచ్చి నీజననిగాదె
గురుభార్యతోఁగూడి గురుశాపమున కళామందుడైన శశినీమామగాఁడె
సాహసంబున యతీశ్వరునితోఁబోయిన యతివ, సుభద్ర నీయత్తగాదె॥
తే॥ గీ॥ సద్గుణంబులఁగలిగిన సచ్చరిత్రు
లెవరు నీవంశమందున నిపుడు జెప్పుమ!
వంశమున లేనిగుణములు వచ్చునెట్లు?
గాన నీవును ఖలుఁడవె సూనబాణ!

చ॥ అడవులలోఁ దపంబు ననయంబు నొనర్చుపరోపకారులౌ
పలువురు మౌనివర్యుల తపంబులఁ బాడొనరించి వారిఁబూ
ములుకులతోడఁ గొట్టెదవు మోహప్రవృత్తికిఁ బాలుసేయనీ
ఖలగుణమెట్లుఁ దెల్పెడిఁ గావున మానుము దుష్టకార్యముల్.

# గ్రంథస్వీకారము

## ఆంధ్రమేఘసందేశము:—

ఇయ్యది అనుపమానమహాకావ్యమని ఖండాంతరులచేఁగూడ పొగడ్తగన్న మహాకవి కాళిదాసవిరచిత మేఘసందేశమునకుఁ దెలుఁగు. ఇది సంస్థానికవిరాజ శ్రీవత్సవాయి వేంకటనీలాద్రిరాజయ్యచే రచియింపఁబడినది. కవిరాజుగారు చాల శ్రమపడి కాళిదాసుని యభిప్రాయములను చక్కఁగ నిముడ్చి పద్యములను రచించిరి. ఇయ్యది యాంధ్రీకరణమగుటచే శైలికొంచెము కఠినముగనున్నను ఘనగాంభీర్యాంకితమై తనరారుచున్నది. కథాకల్పనాకుశలతయూర్జితమేమిటో పరిగణించుట జగమెఱింగిన బాపనికి జందెమిడుట యగును. కవిరాజుగారి శైలి తెలియుటకై రెండుపద్యములను నుదాహరించెదము.

శా. ఆపీటన్ నడిరేయి వీథి బడి గాంతాగారమున్ జేరు న
ప్రాప్యంబోజముఖిక ల్గిబిల్లిగొని చూపుల్ మాపు పెంజీకటిన్
నీవెంతేనొరగంటి పైడిరేఖను నిద్రింపఁగ్రొమ్మిమ్మున్
దారిన్ జూపుము వానలుల్లుఱుము చిన్నఁగన్ మ్రోఁతలేకుండుమీ.

మ. ననుకంఠంబున కౌఁగిలించికొని యానాడీవుశయ్యాతలం
బున నిద్రింపుము నేలొకో మిగులవాపోఁగాఁ దమమున్ లేచి మా
నినియేమేమని యేగతింబడుఁగ నా నేఁగూడ నీవొక్కఁకాం
తనుగూడంగలఁ జేసినన్ననెలోఁ నన్ నవ్వొంమున్ ననుక్.

ఈపుస్తకము వెల 0—5—0 లు. వలయువారు గ్రంథకర్తగారికి, తెలిపి వ్రాసినఁ బడయఁగలరు.

---

## కైవల్యనవనీతము:—

కైవల్యనవనీతము (ద్వితీయభాగము) అనువేదాంతగ్రంథము బ్రః కనుపర్తి శ్రీవిద్యానందనాథులుగారిచే రచియింపఁబడి వారిపుత్రులగు శ్రీమార్కండేయశర్మ గారిచేఁ బ్రకటింపఁబడి మాకార్యస్థానమలంకరించినది. ఈగ్రంథమునకు టీకాతాత్పర్యము గ్రంథకర్తయేవ్రాసియున్నారు. కాన, అంపలిగుణవిశేషములు చదువరులకానందము గలుగఁ జేయునని వేరుగవ్రాయనక్కఱలేదు. ప్రథమమున వేదాంతాభ్యాసమును జేయువారంతగా దీనియుపయోగమును తెలిసికొనజాలకపోయినను వేదాంతమునందించుక పరిశ్రమగలవారికి యీపుస్తకరాజము చాలయుపయోగకరమని మాయభిప్రాయము. దీనివెల రు 1—8—0

వలయువారు:— కనుపర్తి మార్కండేయశర్మగారు,
[illegible] పేట, గుంటూరు. ([illegible])

"మీ రెక్కడనుండివచ్చితిరి. ఈమహారణ్యముగుండ నెక్కడకు పోయెదరు?"

"నేను పట్టణము నుండి వచ్చుచున్నాఁడను. ఈసమీపమునను న్న యూరునకుఁ బోయెదను. అచ్చట మాగృహమున్నది."

"మీ రెవ్వరు?"

"నేను సన్యాసివలెఁ గన్పట్టుచుండుటలేదా?"

"మీరు చాలవృద్ధశరీరులుగను రూపవంతులుగను గన్పడుచున్నారు. సన్యాసమేల స్వీకరించితిరి?"

"బిడ్డా!" అదియంతయు నీ కెందులకు? ఈవృత్తాంతము నడిగి తెలిసికొనుటవలన నీకేమైన ప్రయోజనమున్నదా?"

"మహాత్మా! వెట్టిమొట్టిప్రశ్నలను చాలగనడుగుచున్నాఁడనని యాగ్రహింపకుఁడు. వినోదార్థమిట్టివిషయములను దెలిసికొనఁగోరితిని. అంతియే కాని వేఱు కారణమేమియు లేదు."

"వినోదార్థమే నేను సన్యాసినైతిని."

"మీరు నవ్వుచున్నారు. మీరు సన్యాసులని తలంపను."

"నీవట్లెన్నఁడును దలంపవలదు. నిశ్చయముగ నేను సన్యాసినే."

"బహుళ మంత్రములు మీకు వచ్చియుండు ననుకొనెదను."

"పెంపలకొలఁది మంత్రములు నాహృదయ గతమైయున్నవి."

"మీరు మరల నవ్వుచున్నారు. మాయమ్మకుకూడ నీమంత్రములసంగతి యంతగా తెలియదు. మీకు అస్త్రవిద్యయందు నేర్పుకలదా?

"కలదు."

"మనుష్యులను నిద్రపోవునట్లు చేయఁగలరా?"

"ఆఁ. చేయఁగలను."

"మీరు శ్వాసమును బంధింపఁ గలరా?"

"బంధింపఁ గలను."

"దినముల కొలఁదిగ?"

"ఆఁ."

"మహాత్మా! అదియెట్లు సాధ్యమగును?"

"అది సాధ్యమే. నిశ్చయము. కాని ఆవిషయమును నీకిప్పుడు వివరముగ నేను చెప్పనులేను. నీవు గ్రహింపనులేవు."

"మీరు గాలిలో నెగురఁగలరా?"

"ఆఁ. నేను పక్షివలెనే నెగురఁ గలను."

"మీరు పక్షులగుట యెట్లు?"

"లేకున్న నేను గాలిలో నెగురుటెట్లు?"

"మహాత్మా! మీరు పరిహాసమాడుచున్నారు. అనుగ్రహించి నిజము చెప్పుఁడు."

"నిజము. నేను పరిహాసమాడుచునే యున్నాఁడను. కాని నిజమే పలుకుచుంటిని. నీకు నమ్మకమునకుఁ గావలయునన్నచో నిట్టియసంగతపు కల్పనాకథలను చెప్పువారనేకులు గలరు."

"పోనిండు. గడచిపోయిన వృత్తాంతములను మీరు చెప్పఁగలరా?"

"చెప్పఁగలను."

"అట్లయినచో నేనెవరినో చెప్పుఁడు. నేనొక గొల్లపిల్లవాఁడనని మాయమ్మ చెప్పినది. జనులందఱును నన్నొక క్షత్రియబాలుఁడందురు. ఇందేది నిజము?"

"నీవేమనుకొనుచున్నాఁడవు?"

"క్షత్రియుఁడననియే నాయభిప్రాయము."

సన్యాసి యాబాలున కాతనిచారిత్రమును, ఆతని పూర్వులలో కొందఱిచారిత్రమును తెలియఁజెప్పెను. "బాప" నికి హృదయమున నుద్రేకముదయించెను. అంతలో వికాసము సంతోషమును గలిగెను. అంతలోనే ముఖము వైవర్ణ్యమై నేత్రముల నశ్రువులు గ్రమ్మెను.

"మాయమ్మ యీవిషయమును నాకడ దాచకుండనుండవలసినది. అట్లయినచో మాతండ్రి మరణమునకుఁ గారకుఁడైన సౌషర్ వాను నీపాటికేవధియించి యుందును."

"నీవు బాలుఁడవు. అతీతమేగాని భవిష్యము నెఱుంగఁజాలవు. మీయమ్మ చేసినదానికై యామెయెడ తప్పెంచకుము. ఆమెచేసినదంతయు సరియైనదియే."

సన్యాసి బాలునకుఁ దృప్తి కలుగునటుల యంతయును జెప్పెను.

"చంద్రసేనా? నీవిక పోవచ్చును."

"నేను వెళ్ళను. మీగృహము జేరువఱకును మీతోఁగూడ నేనును వచ్చెదను."

“మాగృహమిక్కడనే. నేను పోయెదను.”

“మాయిల్లీపర్వతములలోపలనా? అయినచో నేనును వచ్చెదను.”

“మాయిల్లంత చూడఁదగినదికాదు. మార్గముకూడ సరిగానుండక రాళ్ళతోడను ముండ్లతోడను నిండియుండును. అవి రెండునుగూడ నీమనసునాకర్షించునవికావు.”

“మీరామార్గమున నడచుచున్నప్పుడు నేనుమాత్రమేల నడువకూడదు? మహాత్మా! మీరు మాపూర్వులచారిత్రములను జెప్పితిరి. గడచినవృత్తాంతములనుఁ దెలిసికొనినట్లే భవిష్యద్వృత్తాంతములనుగూడఁ దెలిసికొనఁగలరా?”

“తెలిసికొనఁగలను.”

“అట్లయినచో మీరు సన్యాసులుగారు. మీరొక మహామునులరు.”

చంద్రసేనుఁడు మొదటినుండియు సన్యాసి విషయమున సందేహము నొందుచునే యుండెను. మహర్షులచరిత్రముల నాతఁడిదివఱకు వినియుండెను. వారికథలను చదువుకొని యుండెను. మరియు తనపూర్వుఁడొక్కఁడొకప్పుఁడొక మహామునిని గలిసికొనెనని యీబాలుఁడిప్పుడే యీసన్యాసివలననే వినియుండెను. అందుచేఁ దప్పక యీతఁడొక మహామునియని నిశ్చయించుకొని యాతని పాదములపైఁబడి నమస్కరింప

“బిడ్డా! లెమ్ము. లెమ్ము. నిక్కముగ నేనొకమహామునినే.” అనియెను.

“మహాత్మా! మీపేరెవరు?”

“నాపేరు విమలానందుఁడు.”

“మహాత్మా! నాయెడ ననుగ్రహముంచి నన్ను మీశిష్యులలో నొకనిగాఁ జేర్చుకొని నాకు విలువిద్యయు, ప్రకృతిశాస్త్రమును, నీతిధర్మశాస్త్రములు మొదలగునవి బోధింపవలయును.”

చంద్రసేనుఁడొక సంవత్సర మామహర్షి యాశ్రమములోనుండి యెన్నియో శాస్త్రముల నభ్యసించెను. దృఢమనస్కుఁడగు యోగిచందమున యోగనిద్రను పొందు టెట్లో, చాలకాలము శ్వాసమునాపి యుండు టెట్లో, ఇష్టమువచ్చినప్పుడు ప్రాణములను విడుచు టెట్లో యాబాలుఁడు చక్కగా తెలిసికొనియెను. మరియు, దూరదృష్టి దూర శ్రవణములయందుకూడ మిగుల నేర్పరియయ్యెను. కాని భవిష్యము నెఱుంగుశక్తి మాత్ర మాతఁ డభ్యసింపలేదు. శిరసుచుట్టును పరిధులవలెనున్న వివిధవర్ణములు, శ్వాసములలో జరుగు మార్పులనుబట్టి మనోభావములను గ్రహించుటలోఁగూడ నాతఁడు మిగుల నేర్పరి

యయ్యెను. కేవలము మహామునులే గాక జనులందఱుఁగూడ నిత్యులేయని యాతఁడెఱింగెను. కాని శాశ్వతముగా నెల్లప్పుడును జీవించియుండవలెనను తలంపాతనికిఁ గలుగలేదు. శాస్త్రవిషయమున మాత్రమాతఁడు పరిపూర్ణుఁడయ్యెను.

సంవత్సరాంతమున నాతఁడింటికిఁ బయనమయ్యెను. మొట్టమొదట నే చెట్టుకడ వారిరువురును గలిసికొనిరో ఆచెట్టువఱకును నేనుగూడ వచ్చెదనని మహాముని యాతని తోఁడ వచ్చుచుండెను. మార్గమధ్యమున నిదివరకెప్పుడును జూడనిదియు సగము మనుష్యరూపమును సగము సర్పరూపమును గల యొక యద్భుతాకృతి యాబాలునకుఁ గనుపట్టెను. ఆతఁ డద్భుతముతోఁ జూచుచుండ నది తనతోఁక నాతనిపాదములకుఁ జుట్టి మొగము నాతని యొడిలోఁ బెట్టెను. బాలుఁడు తత్క్షణమే విల్లును గైకొనియెను. ఎన్నఁడును చూడని మనోహరస్త్రీముఖముఁ గలిగియుండుటచే దానిని చంపవలెనను తలంపాతనికిఁ గలుగలేదు. కాని తనను గాపాడుకొనుటకై విల్లును చేతఁ బట్టెను.

"ఆగుము. ఆగుము. చంద్రసేనా! కొట్టకుము" అని కేక వేయుచు విమలానందుఁడు దగ్గరకు వచ్చి "ఇట్టిరూపమును నీవెన్నఁడును చూచియుండలేదు. కాని మేము బాగుగా నెఱుఁగుదుము. ఇదియొక యప్సరస. అప్సరసలకు ఆలోచనలును చేష్టలును మనవలెనే యుండును. మనము భూమిపై చరించుచుందుము. వారు నీటఁ జరించుచుందురు." అనియెను.

"ఈమె నాపాదములను చుట్టబెట్టుకొనినదెందులకు?"

"ఆమె యిప్పుడు ప్రాణపరిత్యాగ మొనర్పనున్నది. మాబంధువుఁడొకఁడామె నిక్కడకుఁ గొనితెచ్చి తనను బరిణయమగుమని కోరెను. అస్వాభావికమగునట్టి యాకార్యకరణమున కామె యియ్యకొనలేదు. క్రూరస్వభావుఁడగు నాతఁడామెను మఱలఁగొనిపోలేదు. మే మెన్నివిధముల బ్రతిమాలుకొనినను బెదరించినను కార్యము లేకపోయినది. అందుచేత నామె ప్రాణములఁ గోల్పోవనున్నది."

"మహామునులలోఁగూడ క్రూరస్వభావులున్నారా?"

"ఉన్నారు. మహామునులు గూడ మనుష్యులే యనియు వారుగూడ తప్పిదములను జేయుచుందురనియు జ్ఞాపకముంచుకొనుము. ఈమాబంధువునివంటి వెఱ్ఱివాండ్రిక్కడక్కడ నరుదుగానున్నారు. మహారాజులు తదితరులలోఁగూడ నిట్టి వెఱ్ఱివాండ్రనేకులున్నారు. అందు ముఖ్యముగ నీదేశమునకన్నఁ బరదేశములలో విస్తారముగ నున్నారు. నీచారిత్రి

మంతయు నావలన వినియుండుటచే నీవెవ్వరవో ఈమె యెఱుంగును. ఇంతేగాక, ఒకప్పుడతిక్రూరుఁడగు పల్లెవాఁడొకఁడు జలములో నీమెను బట్టుకొని పోవ యత్నించుచుండ నీతండ్రి యీమెను వదిలిపించెను.అది యీమె జ్ఞాపకముంచుకొని కృతజ్ఞత కలిగియున్నది. నీవు చాల నాశ్చర్యపడుచున్నాఁడవు. ఇంతకంటె నాశ్చర్యపడఁదగినవిషయ మొకటి యున్నది. ఆక్రూరుఁడగు పల్లెవాఁడే మాయీబంధువుఁడు. అతఁడీమెయెడ నెక్కుడు లేని ప్రేమమును గలిగియున్నాఁడు. అయిన నాకథ నింతతో నిలిపెదను. నీవడిగిన ప్రశ్నకింతవరకును బ్రత్యుత్తరమీయలేదు. ఈయప్సరసకారణములేకుండ నిన్ను చుట్టుకొనినదికాదు. నీచేతిని విప్పి యీమెనోటికడ నుంపుము.''

అప్సరస యీబాలుని హస్తమున బ్రకాశమానమగు నొక పెద్దవజ్రము నుమిసి యాతనిని వదలి క్రిందపడి ప్రాణములను విడిచెను. ఆశ్చర్యనిమగ్నుఁడగు చంద్రసేనునకు విమలానందుఁ డావిషయము నిట్లువిప్పి చెప్పెను.

"ఇది నిజమయిన వజ్రము. ఇట్టియప్సరసలు చచ్చిపోవునప్పుడిట్టి వజ్రము నొక్కదాని నిచ్చుచుందురు. అది యందఱికి నీయరు. ప్రకాశమానమగు నట్టిగొప్పరత్నమును గ్రహింప నెవ్వరర్హులో వారికే యిచ్చుచుందురు. ఈరత్నము గొంచెము పెద్దది. ఇది నీకిరీటమున స్థాపింపుము. నీహృదయమునకు నిర్మలత్వమును, విలాసమును, చురుకుదనమును గలుగుచుండును. మఱియు నీరత్నము సర్వవిధవిషహారి యని కూడ జ్ఞాపకముంచుకొనుము.''

వారిరువురును చెట్టుకడకు వచ్చిరి. మొదట నెచ్చట వారిరువురును గలిసికొనిరో యచ్చటనే మరల విడిపోవుసమయము తటస్థమయ్యెను. చంద్రసేనుఁడు మహామునికి సాష్టాంగవందన మాచరించి యాతని యాశీర్వాదమును బడసి సెలవుఁగైకొని నగేంద్రపురమునకై బయలువెడలెను. "నేను రాజస్థానమహారాజ్యమునకు చక్రవర్తియగు చంద్రసేనుఁడనుగాని 'బాప' యను గొల్లపిల్లవాఁడనుగా''నని తల్లితోఁ జెప్పవలయునను నుత్సాహముతో నాతఁ డతిత్వరితముగ నడచుచుండెను.

# మూడవ ప్రకరణము.

## మాతృవియోగము.

కుమారుఁడు తనయొద్దనుండి వెడలినపిదప నాతనికొఱకై చింతించుటమాని రాణి యాతని సాహసకార్యములను గూర్చి యాలోచించుచును, బయలుదేరునప్పు డతఁడు పలికిన సాహసవాక్యములను దలపోయుచును కాలము గడపుచుండెను. కాని ఆదినమున కాదినము, ఆమాసమున కామాసము గడచిపోవుచుండెను. ఆతఁడింకను రాలేదు. తల్లికి భయమును సందేహమును అంకురించెను. ఒక్కొకప్పుడామె తనమనమున నిట్లు తలపోసికొనుచుండెను. "నాముద్దుబిడ్డ చంద్రసేనుఁ డెక్కడనున్నాఁడు? ఆతని నింక నేను చూడఁగలనా? ఆతఁడు జీవముతోనున్నాఁడో? లేదో? ఏపెద్దపులియో, ఏక్రూరమృగమో నాబిడ్డను తినివేసియుండును. లేదేని శత్రువు లాతని నెదిరించి ప్రాణముల హరించియుండురు. లేకున్న దుర్మార్గుఁడగు నాపక్షియాశత్రువా బాలుని పట్టుకొని సంహరించియుండును. లేకున్న నీపాటికి రాకుండనుండునా? ఏమి నాభయము? ఏమి నాపిచ్చియూహలు! ఉపద్రవమువచ్చునంక పోననియు, మిగుల జాగ్రతగ నుండెద ననియు నాతఁడు నాతో శపథమొనర్చినాఁడు. బహుశః ఆతఁడు జీవించియుండును. అవివేకముచే నేనే యిట్టి భయమొందుచున్నదానను. నేనెంతదురదృష్టమును దెచ్చిపెట్టుకొంటిని? అయ్యో! మొదట నేనాతని నెందులకుఁ బోనిచ్చితిని? ఆదినమున కాదిన మామె విచారమధికమగుచుండెను. ఒకనాఁడామె యధికవిచారముతోఁ గూర్చుండియుండ నంతలో బాలుఁ డరుదెంచి వందనమొనర్చి "అమ్మా! నేనొకచక్రవర్తిని. గోపబాలుఁడనుగాను. నాపేరు చంద్రసేనుఁడు. నాచారిత్రము నొకమహాముని చెప్పినాఁడు" అనియెను.

రాణి బిడ్డనెత్తికొని కండ్లనశ్రువులుగ్రమ్మ ముద్దుఁబెట్టుకొని యొడిలోఁ గూర్చుండఁబెట్టుకొని ముంగురులు దువ్వుచుండెను.

‘‘అమ్మా! నీవు చేసినదంతయు మనమేలుకొఱకే చేసితివి. అయినను గడచిన దానికై చింతించిన ప్రయోజనము లేదు. ఇఁక మనము యోచింపవలసినదిది. ఇఁక మనమిట నుండరాదు. నా రాజ్యమును మరల నేను గైకొనియెదను’’

‘‘బిడ్డా! నీవు పదేండ్ల బాలుఁడవు. రాజ్యపాలనమున కింకను మిగుల పసివాఁడ వగుటచే శక్తిచాలదు. నీవింక నెన్నియో విషయములు నేర్చుకొనవలసియున్నది’’

‘‘నేను పసివాఁడనని భయపడకుము. నీవనుకొనినవేగాక నింక నెన్నియో విషయములు మహామునియొద్ద నభ్యసించితిని.’’

మహాముని యాశ్రమమున తాను చేసినదియును నేర్చుకొనినదియును జెప్పి రత్నము నామెకుఁ జూపించెను.

‘‘బిడ్డా! నాకిఁక భయపడఁబనిలేదు. నీవేగి సింహాసనమధిష్ఠించి రాజ్యపాలన మొనర్పుము.’’

ఆరాత్రియును, ఆమరుసటి దినమునను చంద్రసేనుఁడీసంవత్సరమును దానెట్లు గడపినదియు, నేమిచేసినదియు వివరముగ తల్లికెఱింగించెను. రాత్రి పరుండఁబోవునప్పుడు వారికిరువురకు నీక్రిందిసంభాషణ జరిగెను.

‘‘అమ్మా! మనము, రేపే బయలుదేరవలయును’’

‘‘బిడ్డా! వలదు. నేను రాను. నీవొక్కఁడవె వెళ్లుము. నేనింకనిక్కడఁ గొన్ని నాళ్లుండవలయునని యున్నది.’’

‘‘ఇక్కడెందులకు? నీవెవరవో నిజము బయల్పడేని యిచట నిక్కట్టుల పాలగుదువు.’’

‘‘నేనెచ్చటనున్నను నాకు కష్టములే గలుగుచుండును. కాదని నీయభిప్రాయమా? ఆతుచ్ఛుఁడగు మ్లేచ్ఛుఁడింకను నానిమిత్తము వెదకుచు నేయున్నాఁడనియు, జనులంద ఱందుల కాతని నిందించుచున్నారనియు నీవు వినలేదా?’’

‘‘ఔను. ఆకారణముచేతఁగూడ నీవిట నుండరాదు. నీవు నాతో నుండుటయే శ్రేయము. ఇఁక నామ్లేచ్ఛుని విషయమున భయమొందఁబనిలేదు. సాధ్యమయినంత శీఘ్రముగ వానినంత మొందించెదను.’’

‘‘బిడ్డా! చంద్రసేనా! నాయభిప్రాయమును నీవు గ్రహింపలేదు. నాప్రాణ రక్షణకై నేనిఁక దాగియుండను. వీరతండ్రి యీలోకమును వీడిపోయినతోడనే నేనీ

తనువును బరిత్యజింపవలసినది. కాని నేనట్లుచేయక యింతవఱకును నీనిమిత్తమై బ్రతికి యుండితిని. నీవిప్పుడు పెద్దవాఁడవైతివి. నీరాజ్యమును నీవు పరిపాలించుకొనశక్తి కలిగి నది. నేనిఁకజీవించియుండఁబనిలేదు.''

ఆతని నేత్రముల నశ్రువులుగ్రమ్మెను. మొగము నొకమారామె యొడిలోనికివంచి మరల పైకెత్తి "అమ్మా! ఎంతోప్రేమతో నన్నింతవఱకును బెంచి పెద్దవానిని జేసితివి. ఒక్కసంవత్సరము నన్ను వీడియుండుటకే యెన్నియోవిధముల పరితపించితివి. ఇప్పుడు శాశ్వతముగ నన్ను విడిచిపోఁదలంచితివా?''

బాష్పములాతని కపోలములపైఁబడి ప్రవహించుచుండెను. తల్లియు నేడ్చుచు నిట్లనియెను. "బిడ్డా! ఏడువకుము. నాకుసమస్తమును మీతండ్రితోడనే గతించినవి. నీకొఱకు నాజీవిత మెంతకాలమవసరమో అంతకాలమును బ్రతికియుండితిని. ఇఁకనా మేనఁబ్రాణములు నిలువలేను.''

"అమ్మా! నాకు నీయవసరము లేనికాల మెప్పుడైన నుండునా? మాతండ్రిగారు లేకపోయిరను లోప మొకటితక్క నీకేకొఱంతయునులేదు. అమ్మా! నేను రాజ్యము చేయుచుండ నీవు చూడవా?''

"బిడ్డా! నేను బ్రతికియుండిన లాభమేమి? నాకొఱకై యామ్లేచ్ఛుడు పదేపదే నీమీదకెత్తివచ్చి నిన్ను శ్రమపెట్టుచుండును. నేను లేకుండనున్నచో నెమ్మదిగ నీరాజ్య మును నీవుపాలించుకొందువు. నీజోలికెవ్వరును రారు.''

"నీవు చచ్చిపోయినచో నాకేమి రాజ్యమమ్మా! నేనిఁక రాజ్యమును గైకొందునా?'

"నీకింక నొకవిషయమును జెప్పెదను. ఇఁకకొన్నినిముషములకు నన్నును ఈప్రపంచమును వీడిపోవుననగా మీజనకునితో "నేనేగి శత్రువుతో రణమొనర్చెదను. మరియు లోబడుట తటస్థించెనేని యంతకంటె మేలు గావున ప్రాణములను బరిత్యజించెదను" అనిచెప్పితిని. "నీప్రాణములపై యాశలేకున్నను మనకును మనవంశమునకును ఉదకదానమొనర్చుటకై జన్మింపనున్న బాలునికొఱకు నీవెట్లైన ప్రాణములఁజేతఁబట్టి బ్రతికియుండు.'' మని యాయన నన్నెన్నియో విధముల బ్రతిమాలుకొనియెను. "అట్లయిన శిశువు జన్మించి పెద్దవాఁడగువఱకును బ్రతికి యుండి పిదప మిమ్ముఁ గలిసికొనియెదనని'' అప్పుడాయనతో చెప్పియుంటిని. ఆయనయు నందులకంగీకరించెను. ఇప్పుడా సమయ మువచ్చినది.''

నాజరు—(రౌద్రముతో) ఎవరక్కడ?

భటుఁడు—ఏమియాజ్ఞ?

నాజరు—నీ వీవదరుపోతుఁ గొనిపోయి కారాగారంబునఁ బడవేయుము.

భటుఁడు—చిత్తము (అని యోగిసమీపమునకు పోఁబోవును)

యోగి—(కోపముతో విజృంభించి నిజోత్తరీయాంతరాంచితకృపాణిఁ జేకొని ఝళిపించుచు) ఓరీ! సేవకాధమా! ఉత్తమసౌఖ్యప్రదంబయిన స్వతంత్రజీవన మొనరింప నేరక, పొట్టఁ జేఁబూని నీచమైన యీదాస్యవృత్తి నమరియున్న మందబుద్ధివగు దుర్బలుండవు. నీవా నన్ను బంధింప వాడవు? పో పొమ్ము; నిష్కారణముగ మదీయ నిశితాసికిఁ బలి గాకుము.

భటుఁడు—(యోగి కత్తిదెబ్బకుఁ దొలఁగి హా! హా! యనుచుఁ బాఱిపోవును)

యోగి—(రౌద్రముతో) ఓరోరి! పఠానువంశార్ణవబడబానలా! బానిసీఁడా! నాజరుద్దీన్ రాజాధమా!

ఆ. వె. పృథివిఁ బాలువోసి ♦ పెంచిన పాముట్లు
దరిము పడిన తప్ప ♦ దైల మట్లు
చెఱుదు వనుచు నీకుఁ ♦ జెప్పిన వాక్యముల్
వినక నీవు! చెఱుగ ♦ కసలినావొ?

(అని నాజరుపై నుఱుకఁ బోవును)

నాజరు—(భయకంపితుఁడై యెలుఁగెత్తి) హా! హా! గయాజుద్దీన్ రహీమాన్ ఖాన్ జలాలుద్దీన్ ప్రభృతులారా! రండు. రండు. పట్టుకొనుఁడు. పట్టుకొనుఁడు; వీరీదుష్టుని పట్టుకొనుఁడు. త్వరపడుఁడు. (అని సింహాసనముపై నుండి క్రిందపడి మూర్ఛిలును)

గయాజు, రహిమాను, జలాలు—హా! హా! పట్టుకొనుఁడు. పట్టుకొనుఁడు (అనుచు గంద్రగోళము సేయుచు ఒఱలనుండి కత్తులఁ దీయుచు భీతచిత్తులై త్రొక్కిళ్ళాడుచుందురు)

యోగి—(కోపముతో నాక్షేపణపూర్వకముగా) ఓహోహో! కేకవైచిన పిక్కబలముఁ జూపు ధైర్యవంతులైన యీపోటుమానిసులా నన్నుఁ బట్టుకొనువారు. మంచిదేఁ కానిమ్ము. (కత్తిఁ ద్రిప్పుచు)

చ. ఘనతరశౌర్యధైర్యరిపు ♦ కాననపావకుఁడైన గౌతమే
శుని సచివోత్తముండు నతి ♦ శూరశిఖామణియైన దుగ్గడా

స నునతఁడీతఁడే వినుఁడి ♦ యన్యునిగాఁ దలపోతమాని మీ
మనములనెంచికొండిఁకను మారణదేవతవచ్చినట్లుగన్.

(అని రహిమానుఖానుని శిరచ్ఛేదం బొనరించి గయాజుద్దీన్ కుడిచేతిపై నొకగాయ మొనరించి జలాలుద్దీన్ వక్షముపై నొకతన్నుఁ దన్ని పడఁగొట్టి పాటిపోవును.)

గయాజు } హా! హా! చచ్చితిమి. మోసము. మోసము. పోవుచున్నాఁడు. పో
జలాలు } వుచున్నాఁడు. పాటి పోవుచున్నాఁడు. (అని క్రిందఁ గూల బడుదురు.)

నాజరు—(స్మృతిఁ దెచ్చుకొని తొందఱతో రహిమాన్ ఖాన్! రహిమాన్ ఖాన్! జలాలుద్దీన్! జలాలుద్దీన్!

జలాలు—(స్మృతి దప్పి నెమ్మదిగ నవనిపైఁబడి యాయాసపడుచుండును.)

నాజరు—గయాజుద్దీన్! గయాజుద్దీన్!

గయాజు—(నెత్తురు కారుచున్న కుడిచేయి పట్టుకొని మెల్లగ లేచి నిలిచి యాయాసపడుచు నిట్టూర్పు బుచ్చి హీనస్వరముతో) పాదుషావారికి సలాములు.

నాజరు—మన రహిమానుఖా నేఁడీ?

గయాజు—(విచారముతో) దేవా! ఇంక నెక్కడి రహిమానుఖాన్?

నాజరు—(ఆత్రముతో) అదేమి?

గయాజు—(విచారముతో) అ మ్మాయయోగి ఘోరాసిధారాహతింజేసి మన రహిమానుఖా నాపరలోకంబుఁ జూడఁబోయెను.

నాజరు—(విచారముతో) అన్నా! ఎంతకష్ట మెంతకష్టము. (విస్మయముతో) నీ వదేల నీరసముగా నుంటివి?

గయాజు—ఆ మోసకాని కత్తిదెబ్బయే నన్ను నీస్థితికిఁ దెచ్చినది.

నాజరు—(ఆశ్చర్యముతో) ఆ! ఏమి? ఎక్కడ తగిలినది?

గయాజు—ఇదిగో చూడుఁడు. (అని తన కుడిచేయిఁ జూపును.)

నాజరు—(విచారముతో) అయ్యో! పాపము. గొప్పదెబ్బ తగిలినది. శస్త్రచికిత్సకుఁ బిలిపించి తగువైద్యంబుఁ జేయించుకొమ్ము.

గయాజు—చిత్తము.

నాజరు—(జలాలు వైపునకు వ్రేలితోఁ జూపి) ఆ పడితన్నుకొను వాఁడెవఁడు.

గయాజు—అయోధ్యా పురేశ్వరుండైన మన జలాలుద్దీన్.

నాజరు—అదేమి? అట్టు లున్నాఁడు?

గయాజు—ఆ దోసకారి పదతాడనంబునఁజేసి పడి తన్నుకొనుచున్నాఁడు.

నాజరు—ఆయుర్వేదశాస్త్రజ్ఞు నొకనిఁ బిలిపించి యాతనికిఁ గూడఁ జికిత్సఁ జేయింపుము.

గయాజు—మహాప్రసాదము.

నాజరు—అడుగ మఱచితి నమ్మాయయోగి యెవండు?

గయాజు—గౌతముని మంత్రిశేఖరుండయిన దుర్గదాసఁట.

నాజరు—ఆతండు దుర్గదాసని నీకెటులుఁ దెలిసినది.

గయాజు—ఆతఁడే చెప్పుకొనినాఁడు.

నాజరు—అటులా? అవు నాతండు దుర్గదాసే యగును. కాకున్న నిట్టి యవక్ర పరాక్రమబలధైర్యస్థైర్యగాంభీర్యసాహసంబు లన్యులయం దుండఁజాలవు.

గయాజు—పోలికఁ బట్టి మునుము న్నాతండు దుర్గదాసేమో యని యనుకొంటిఁ గాని వేషము జూచి యా శంకను నిశ్శంకఁ జేసికొంటిని.

నాజరు—అవును. నేను నట్టులే తలంచితిని.

గయాజు—చిత్తము. నేఁడిందు మాయదృష్టంబునంజేసి మీరొక్కరుమాత్ర మనపాయముగ నుండఁ గలిగితిరి.

నాజరు—అవునవును. ఇంతవర కయినపిదప నిఁక దడయ రాదు. మీరిరువురుఁ బునరారోగ్య సమంచితులైన వెనుక నా గౌతమునిమీఁదకు మనము దండు వెడలవలయును. అపుడు మన సైన్యములకు మన జలాలుద్దీనునే సేనానిగాఁ జేయ దలంచితిని.

గయాజు—(సంశయముతో) జలాలుద్దీనునా?

నాజరు—ఏమి? అటులడుగుచుంటివి? ఆతనికన్న నెక్కుడగు పోటుమానిసి మఱియొకం డిపుడు మన వారిలోఁ గాన రాఁడు.

గయాజు—కాబట్టియే—

నాజరు—దానికేమి లెమ్ము. అది కాలవశతంజేసి ప్రాపించినది; కనుక యవిచారణీయము.

గయాజు—(అర్ధాంగీకారముతో) చిత్తము.

నాజరు—ఇఁకను నే నంతఃపురంబున కేగెదను. (అని పోఁబోవునంత యవనిక జాఱును.)

ఇది ప్రథమాంకము.

# రాజపుత్త్రి విజయము.

## ద్వితీయాంకము.

[ఆర్గళపురముకోటలోని యొక ప్రదేశము—వృద్ధకంచుకి ప్రవేశించుచున్నాఁడు]

కంచుకి—(విచారముతో) లేచి పదిబారలదూరము నడిచి పోవుదమన్నఁ గాళ్లు [illegible] నిలుచుండుదమన్న నీనడుము, నేదే నొక పనినిఁజేయుదమన్నఁ జేతులు, నెదుట [illegible] జూతమన్నఁ గన్నులును, వాటివాటి పటుత్వంబులఁ దప్పె [illegible]! దైవమా! యని నాలో నే నెపుడుఁ బరితపించుచుండ, నిఁకముందు మనకు నీస్థితి [illegible]బోవుచున్నది కదా యని విచారించుకొనుటమాని, యాపడుచుముండలును, ముండకొడుకులును సిగ్గు లేక, తాతా! నీజుత్తు తెల్లగా నున్నది. నీనడుము వంగిపోయినది. నీదేహము ముడతలు పడియున్నది. నీదగ్గఱ నదిగో ముసలికంపు కొట్టుచున్నది యని చెప్పుచు నెప్పుడు చూచిన అప్పుడు దివాణము పాలిలవలెఁ బళ్లన్నియును బయలఁబడునట్లు వికవిక నవ్వుచు నన్నుపహసించుచుందురు. (కోపముతో) "ఈనాఁడు తిన్నతిండితిండియా? ఈనాఁడు కట్టినబట్టబట్టయా?" వీరికెప్పుడు నీజవ్వనమిట్లు నిలిచి యుండునా? అందఱికన్న నాలోత్తుకూతురు మందర నన్నెక్కువగా నధిక్షేపించుచున్నది. ఈసారి యది కనుపడిన నీదుడ్డుకఱ్ఱతో నాపదురుబోతు కాళ్లపై నొక వాతఁ బెట్టి బుద్ధిఁ జెప్పెదను.

మందర—(పూలపెజ్జతోఁ బ్రవేశించి) అదిగో! భగవానుండైన లోకబాంధవుండు పశ్చిమాద్రి నలంకరించుచున్నాఁడు. దిశాభేదంబుఁబాటింపకున్న నీతండుదయాస్తమయకాలము లందించుకొనఁ దెలుప నలవికాని భేదప్రతిపత్తులం గలిగిన రూపలావణ్యతేజోరాశియై యొప్పుచున్నాఁడు. బాలురును వృద్ధులు నన్నింటను సమానులేయను లోకోక్తిఁ జేసివక్కఁగ ననుభవమునకు వచ్చుచున్నది.

కంచుకి—ఓసీ! ధూర్తకూతురా! నాసంగతిఁదలపెట్టవలదని నీకెన్నిసారులు చెప్పినను వినకున్నావేమే? ఇదిగో! వచ్చుచున్నాను. నిలువుము. దండతాడన ప్రయోగంబునం జేసి నీకు చక్కఁగ నీతిశాస్త్రముపదేశించెదను.

మందర—(ఉలికిపడి చూచి స్వగతము) ఈతఁడు వయసునందెంత పెద్దయో, బుద్ధియందంత చిన్నవాఁడు. కావున నీతనిని లాలింపవలయునే కాని నేను కోపించిన మేలు కాదు. (నవ్వుచు ప్రకాశముగ) తాతా! నీ విక్కడనే యున్నావా? చూడలేదు. కోపింపకుము. నావలన నెద్దియైనఁ దప్పున్న క్షమింపుము.

కంచుకి—(కోపముతో) నీవెక్కడఁజూడఁగలవు? నీపడుచుతనఁపుఁ గర్వము నిన్ను చూడ నిచ్చుచున్నదియా?

మందర—(చిఱునగవుతో) పడుచుతనమో ముసలితనమో నాకు తెలియదు. నా చిత్తం బన్యాయత్తంబగుట నేమేమో తర్కించుకొనుచు వచ్చుచు నిన్నిందరయఁజాలకపోయితిని. దానికేమి లెమ్ము.

కంచుకి—(కోపముతో) దానికేమి లెమ్మన్న నింకనే దానికేమియున్నది? నీవు నన్ను వెక్కిరింపుమాటలాడిన నేమియును లేదు. నేను నీకొక చపేటమొసంగిన నేమియును లేదు.

మందర—(నవ్వుచు) తాతా! గుమ్మడికాయల దొంగయనిన భుజములఁ దడవి చూచుకొనినటులు నీసంగతి కాకపోయినను నింతగ నీవలుకఁ జెందెదవేల?

కంచుకి—(కోపముతో) అదిగో. అదిగో. పలుగాకిరండా! మఱలనటులే పేలుచుంటివి. నేను నీకు తాతనా? నీవు నాకవ్వవుకావా? నేను గుమ్మడికాయల దొంగనైన నీవానపకాయల దొంగవు. ఇగ్గతికెని సరిపోయినది. ఇంక నొకసారి నీవిటులు నన్నాక్షేపించి చూడుము. నిన్నేమి చేసెదనో నీకే తెలియఁగలదు.

మందర—(నవ్వుచు) తాతా కోపింపకుము. శాంతింపుము.

కంచుకి—(నవ్వుచు) మందరా! నీచిత్తంబన్యాయత్తంబయ్యెనంటివి. ఎవ్వరిమీద?

మందర—(సిగ్గునఁ దలవంచుకొని కోపముతో) తాతా! అన్నియునుడిగి కాటికిఁ గాళ్లు చాచుకొనియున్న ముసలివాఁడవైన నీవింకను నీహాస్యప్రసంగంబులఁ గట్టిపెట్టి నావుకావు కదా!

కంచుకి—(హేళనగా) నేను ముసలివాఁడనా? నీవు పడుచుదానవా? నాకెక్కడి ముసలితనము. నీవు నన్ను చీటికిని మాటికిని తాతా! యని పిలువకుము. నాకు కోపము వచ్చును. నేను తాతనైతే మొన్నను నాకు కొడుకెట్లు కలిగినాఁడు? తెలివితక్కువదానా! ఇట్టి పరిసంగముల నిఁక జేయకుము.

మందర—(రోషహర్షములతో) నీవట్టి పరిసంగముల జేయకుండిన నేనిట్టి మాటలనాడను.

కంచుకి—(ఆత్రముతో) మంచిది. అదియేమో చెప్పనైతివి.

మందర—(బొమలుముడివైచి) ఏమి చెప్పవలయును?

కంచుకి—నీవిప్పుడిచ్చట కాలోచించుకొనుచు వచ్చినదానిని

మందర—(ఆలోచించి స్మృతి నభినయించి) అదేనా? మరేమియును లేదు. వడ్లగింజలో బియ్యపుగింజ.

కంచుకి—(విసుగుపాటుతో) అబ్బ. ఇఁక నీవేళాకోళములాడక యున్నది యున్నట్టులు చెప్పుము.

మందర—సంగ్రహము గాఁ జెప్పిన నీవు గ్రహింపఁగలవో? లేవో?

కంచుకి—అయిననదేమో వినియెదను. చెప్పుము.

మందర—అటులయిన వినుము.

కంచుకి—మంచిది.

మందర—అయ్యగారు గృహప్రవేశమగు నప్పటికమ్మగారు గంగా ప్రవేశమైనారు.

కంచుకి—అనిన?

మందర—అదిగో! నీవు గ్రహింపఁజాల వని నేను నీకు మొదటనే చెప్పియుంటిఁ గదా!

కంచుకి—కనుక నే యది సవిస్తరముగాఁ జెప్పుము.

మందర—దేవిగారు పూర్వాచారపరాయణురాలు.' మున్నెన్నఁడాయమ తన పూర్వాచార ధర్మంబుల నుల్లంఘించి యెఱుంగదు. ముఖ్యముగ నామెకు ప్రతియమావాస్యదివసంబునను గంగాస్నాన మొనర్చు నీమంబుఁగలదు. నేఁడమవసయగుటచేఁ

గడచినరాత్రిఁ జాహ్నవీనదియందు జలకమాడ దేవిగారు స్వల్పపరిచారికాసమేతలై తన యనుంగు గూఁతుతోఁగూడ నాయక్కను బట్టిణాధియుక్తలై వెళ్లినది.

కంచుకి—(విచారముతో) అరెరా! మనన రేందుర్రిచే నోడింపఁబడిన పఠాను గుంపులు యుద్ధమునుండి పాఱిపోయియచటనాగరగానది యొడ్డుననే యున్నారఁటకదా!

మందర—(విచారముతో) అవును. అటులే తెలిసినది.

కంచుకి—(విచారముతో) కావున నందామెకు వారివలన నెట్టిముప్పు వాటిల్లఁ గలదోయని నామనంబు శంకించుచున్నది.

మందర—(విచారముతో) నేను నట్టులే శంకించుచున్నాను. దేవి యటనుండి బయలుదేరి యిటకు వచ్చువేళగూడ మించినది. అయిన నిప్పుడేవచ్చునో యింకనే వచ్చునోయని యెదురు చూచుచు నీశ్వరపూజార్థమై యుద్యానవనమునుండి పూలఁగోసి కొని వచ్చుచుంటిని.

కంచుకి—అయితే మందరా! రాజుగారికింతకు మున్నీవృత్తాంత మేమైనఁ దెలియునా?

మందర—(విసుగుతో) పాడినదే పాడరా పాచిపళ్లదాసరీయనునటులేను నీకు చెప్పినదే చెప్పవలసి వచ్చుచున్నది. ఇఁకను నావల్లకాదు. నాకు చాల తొందఱపని యున్నది. నేను వేగముగాఁ బోవలెను.

కంచుకి—(సహర్షము) ఓసీ! తొందఱ పడకుము. ఎక్కడనగ్గిమున కించుక పగ్గంబులఁ బిగియఁ బట్టుము. నిలిచి నామాటల కుత్తరమొసంగుము.

మందర—చెడ్డకాపురమునకు ముప్పేమిటికి చంద్రికాంతలు వండవే పెండ్లా మాయను నటు లయిన యాలస్యమేమో యయినది. ఇఁక గాదగినదానికా? నీవు కోరిన టులుఁ జెప్పవలసిన దానినంతయుఁజెప్పియే పోయెదను లెమ్ము.

కంచుకి—(సంతోషము) నీకడుపు కందపెఱుడై వృద్ధిపొంద. నీయిల్లు వేయియిం డ్లకు మొదలై వర్ధిల్ల. చక్కఁగ నావృత్తాంత మామూలాగ్రముగఁ దెలియఁజెప్పుము.

మందర—యుద్ధమునందరుల నోడించి రాజుగారాత్మీయపురోన్ముఖులై బహు సంతోషముగా నేతెంచి యంతఃపురప్రవేశ మొనరింపక పూర్వమే దేవి స్నానా భిలాషిణియై గంగకు వెళ్లినది.

కంచుకి—తరువాత?

మందర—తరువాతఁ బ్రభువుగారంతఃపురంబునకు వచ్చి దేవియుదంతంబు నన్న దాదులవలనఁ విని మేటివీరులగు భటవర్గంబులతో నాయమ చనిన త్రోవనే త్వరిత గతిఁ బోయెను.

కంచుకి—ఇంతకు నామె పతి యనుజ్ఞఁబొందియే వెళ్లెనా?

మందర—సదాచారంబుగఁ జేయుదాని కిప్పుడు పతి యనుజ్ఞయేల?

కంచుకి—అట్టిదాని కిపుడభ్యంతరము లేదనినవి కనుక.

మందర—అనుజ్ఞనొందలేదు. పొందుదమన్నను భర్తగారు పురంబున లేరు. (లోన మంగళారావములు వాయింతురు. ఆలకించి తొందరతో) అదిగో! మంగళారావములు వినవచ్చుచున్నవి. దేవిగారు వచ్చుచున్నటులు దోఁచుచున్నది. నేనిఁకఁ బోవలయును. ఇటఁదడవు మసలరాదు. పోయి వచ్చెదను.

కంచుకి—మంచిది. నీవు పొమ్ము. నేను నిలుసేరుకొనియెదను.

(ఇరువురును వెళ్లుచున్నారు.)

ఇది విష్కంభము.

కాన్పించును. పర్వతమంతగా నున్నతముగాక వృక్షశాఖలచే నావరింపఁ
బడి దవ్వులకు గోచరముగాకుండెను. కాళి యధిష్ఠించియున్న మండపమీ
గిరిభాగమును దొలిచి నిర్మించినట్లుల సమీపించి పరిశీలించినవారికిఁ దెలి
యనగును. మంటపమునకు వెనుకభాగమున నీపర్వతమును వృక్షమును
దక్క వేఱొండు గానరాదు. నిలువుగనున్న పర్వతభాగములుగాని
మహీజస్కంధముగాని నెక్కుటకు సులభసాధ్యముకాదు. ఎవ్వలనఁ
జూచినను గుహాంతరముగాని మార్గముగాని గానరాకుండెను. తప్పించు
కొనిన కిరాతులెచ్చటదాఁగినదియు నూహింప వలనుపడదయ్యెను. సాహ
ససింహుఁడు తనహయము నావృక్షసమీపమునకుఁ దెచ్చి దానిపైనుండి
యెగసి వృక్షశాఖ నందికొని యంతట గలయఁజూచెనుగాని, యాటవిక
లగాని, వారిసంకేతస్థానముగాని గాంచలేఁడయ్యెను. ఇట్టుల నిరాశఁ
జెంది భూరుహమునుండి దిగివచ్చి సంగరసింహునితో "కిరాతులీయడవిలో
నెచటికో పాఱిపోయియుందురు." అనుసంతఁ గుసుమమంజరి "నాకంటితో
వారీమంటపము వెనుకకుఁబఱచి మాయమగుట గాంచితి." అని యా
గిరిప్రదేశమును దీక్షదృష్టిం బరిశీలించి "అన్నలారా! ఈమంటపము నంటి
యున్న పర్వతభాగము నలుతట్టుల బీటలువారినట్లున్నది. అయ్యది
యెద్దియైన ద్వారమునకు శిలాకల్పితమైన కవాటమని సందియమగుచు
న్నది." అనివక్కాణింప సంగరసింహుఁ డాప్రదేశమును బలముకొలఁది
గెంటెను. పర్వతము నోరుదెఱచినటు లాశిలాకవాటము సగముమాత్ర
మువీడి మార్గమిచ్చెను. లోపల వెలుతురున్నట్టులఁ గాన్పించుటలేదు.
కుసుమమంజరిని రావలదనుచు నావీరసింహులిరువురుమాత్ర మాగుహాం
తరముం బ్రవేశించిరి. సాహససింహుఁడు కొలఁదిదూర మడుగులిడుచు
మెల్లనఁ బోవుచుండఁ దానుపాదములుమోపిన దెబ్బయో క్రిందికి భూమిలో
నికి దించుకొనిపోవుచున్నటు లాతనికిఁదట్టెను. అటువీడినశిలాకవాటము
తటాలున మూసికొనిపోయెను. క్రిందికి దిగఁబడుచుంటిమని సాహస

సింహుఁడు వేయుకేక తలుపుమూసికొనిపోయినప్పుడు పుట్టినశబ్దముతో నైక్యమై ధీరమనస్కుఁడైన సంగరసింహునిగూడ నిశ్చేష్టితుం జేసెను.

చీఁకటి యమోమయము. కన్నునుగన్నునుగానరాకుండెను. సాహససింహుఁడు నేలఁజదికిలఁబడిపోయెను. సంగరసింహుఁడు "భయపడకు" డనుచు ఖడ్గముచేతఁబూని వెనుకకువచ్చి మూసికొనిపోయిన తాతిపలకను వెనుకకు లాగఁ బ్రయత్నించెను. ఇయ్యది కవాటమియ్యది ద్వారమనువిభేదము లేక గుహాముఖమంతట నొక్కటేతాతిగోడవలె నుండెను. ఇటునటుఁ దడవినను పట్టిలాగుటకుఁ దలుపునెద్దియుఁ దట్టదయ్యెను. సాహససింహుఁడును మనసుదృఢపఱుచుకొని తనపాదముల క్రింద దించుకొనిపోయిన దెద్దియో తాతిపలకయేయని స్పర్శమువలన గ్రహించి మెల్లన వెనుకకు వచ్చి కవాటముఁ దెఱచుప్రయత్నమున సంగరసింహునకుఁ దోడుపడియెను. ఇరువురును సత్తువకొలఁది నాతాతితలుపును ముందునకు గెంటిరి; తన్నిరి; గ్రుద్దిరి; కరులు డీకొని కోటతలుపుఁదట్టినటుల భుజములతోఁ దీవ్రముగఁ దట్టిరి. కఱకుటమ్మున నాకవాటముఁ దొలఁచుటకుఁ బ్రయత్నించిరి. ఆశిల చెక్కుచెదరలేదు. వాడికత్తిమొనకుఁగూడ రవంతయుఁ జోటీయలేదు. వేయేల? వారుచేయునదియెల్ల విఫలయత్నమయ్యె. కుసుమమంజరిరోదనమువలె సందిగ్ధమైనహీనస్వరముమాత్రము వీనులసోకుచుండెఁ గాని యవ్వలిమాట యివ్వలికి వినఁబడుటలేదు. అయ్యో! కుసుమమంజరి మరల ననహాయురాలయ్యెగదా!

# మూడవ ప్రకరణము.

సింహాలిరువురు కొండబిలము వెలువడునుపాయము గానరైరి. అలసిసొలసి యచట కొంతవడి విశ్రమించిరి. ధైర్యమాత్రఁగొని ఖడ్గపాణులై లోపలికి మెల్లన నడువసాగిరి. సాహససింహుఁడు పదమిడినంతనే భువిలోనికిఁ గ్రుంగినట్లాతిపలకవైపున నడువక మిగుల జాగరూకతతో నొండొరుప్రక్కను నడుచుచుండిరి. మార్గాన్వేషణశక్తి గాఢాంధకారమున నిరర్థకములయిన నేత్రములను విడనాడి హస్తములనాశ్రయించె. అమవస చీకటియైన చుక్కల వెలుగునకణుమాత్ర మొదిగియుండును. నిశీథమైన నంతనిశ్శబ్దభావము వహింపనేరదు. ప్రళయాంతక మయినపిదప నావరించుఁ బెంజీకటి నిట్టులుండుఁగాబోలును. ఆయుధపాణులయిన శత్రుకోటి నలుతట్టుల ముట్టడించినను క్రూరాస్త్రహతిచేఁ దనువులు గాయపడుచుండినను, రక్తవాహిను లంగముల వరదలుకట్టుచున్నను భయమను నెఱుంగనిసింహాలమనంబులు భయకంపితములయ్యె.

ప్రకాశమా! నీవు సర్వజీవకోటికుపయుక్తపడుచు, నంతట వ్యాపించియుండుసమయమందు నీవిలువఁదలంపకుందురు. నీపోకముహూర్తము దాఁగినచో ధీరులు భీరులగుదురు. జీవకోటి భయవిహ్వలమగును. చేష్టశూన్యమగును. సంక్షోభమెల్లెడలఁ వ్యాపించును. తమోరాక్షసి జగమును మ్రింగివేయును. ఆగుహాంతరమున సింహయుల్లపై నీవాగ్రహించితివి. వారివిడనాడి జాడతెలియకుండఁ దొలగిపోయితివి. నీశత్రువైన యంధతమసమువారిఁ బడఁద్రోసితివి. నిశ్శబ్దరాక్షసి దీనికిఁదోడయ్యె. సింహాలమనంబులు చంచలములుగానుండుటెట్లు? పాపము! వారేమిచేయగలరు! ముందుకు నడుచుటకుత్సాహముదక్కి తరుగుచుండెను; యోచించిరి; పశ్చా

త్తాపముపడిరి; దీనాలాపములు చెప్పికొనిరి; స్వీయగృహములఁ బ్రియవస్తువులదలంపునకుఁ దెచ్చుకొనిరి; దుఃఖమాపుకొనఁజాలరైరి; శోకవచనములు వెల్లడిచేసికొనిరి; ఒండొరుల నోదార్చుకొనిరి.

అవస్థాభేద మొక్కసారి నాకస్మికముగఁ గ్రమ్మినపుడు నూతన భావము నిజముగనున్నదానికంటె వేమడుంగులతీవ్రమున మనంబును దట్టును. నూతనావస్థ దుఃఖహేతువైనచో శోకమినుమడించి చిత్తము నాక్రమించును. అయిన నట్టిమనోవిచారతీవ్రము నడంచుటకు కాల మెయ్యెడల భిషగ్వరుం డగుచుండును. కాలముగడచుకొలంది చిత్తము నవీనావస్థచర్యల కలవడును. విరుద్ధావస్థయే సహజావస్థగఁ దోఁచును. ఆకస్మికముగ నేత్రములుపోయినవానికిఁ గొంతకాలమున కంధత్వము సహజమగును. కొన్నిఘటికలు గడచినపిమ్మట మనసింహులును చీకటితోఁ బరిచయముచేసికొనిరి. శోకవహ్ని చల్లారినది. మనసు కుదుటఁబడి యుపాయాంతరము లన్వేషింపఁ దొడఁగె. ఢిల్లీకోటనుండి పాతాళగతసంకేతబిలమార్గంబు లొకటి రెండు గలవను వదంతి దలఁపునకువచ్చెను. కోటసంరక్షింప శక్యముగాక శత్రువశమగుసమయములందు చక్రవర్తుల వీరపత్నులు వీరస్వర్గముపొందిన తమభర్తలఁ బొందగోరి ప్రజ్వలితాగ్నిఁ బ్రవేశించునపుడును బురుషవేషమున ఖడ్గపాణులై రణరంగమున నురకఁ బోవునపుడును, వంశకర్తలగు తమబిడ్డల దాదులకిచ్చి యీరహస్యమార్గముల నిర్జనారణ్యములకుం బంపుచువచ్చిరను రహస్యకింవదంతులు మన సింహులప్పుడప్పుడు వినుచుండుటచేఁ దాము చిక్కుకొనినబిలమార్గము ఢిల్లీనగరమునకుఁ గొనిపోవచ్చుననునాశ జనియించె.

ఇటుల మరలధైర్యముచేఁబట్టి సొరంగమార్గము కట్టకడఁగనుం గొననిశ్చయించి మరలముందునకు నడువసాగిరి. మార్గము పల్లమునుండి మెరకకు నేర్పడినటులుండెను. పర్వతమెక్కుచున్నటుల వారికిఁదట్టెను. ఎంతనడచినను బిలాంతరమునకుఁ బరిమితి గానఁబడుటలేదు. లోనికిఁబోవు

గొలఁది సారంగము దీర్ఘమగుచుండె. అతిజాగ్రత్తతో నతిమందముగ బదములిడుచుండుటచే వారుగడచినమార్గమెక్కుడుదీర్ఘము కాకపోయినను క్రోశములదూరము నడచినటుల వారికిఁ దట్టుచుండె.

ఓహో! భగవదిచ్ఛ! ఆపన్నులకు ధైర్యమే లక్ష్మిగదా! కలకాలమునువసచీకఁటి కాపురముచేయునా! చీకఁటి తవంత పలుచనై గుహాంతరము నీలమేఘము విరిసిన గగనతలముమాడ్కిఁ జూపట్టె. క్రమమున వేగుచుక్కపొడుపునఁ దెలవారినప్రాచీముఖంబుఁ బోలె వెలవెలనయ్యె. సింహు లత్యంతోత్సాహమున శీఘ్రముగ గమనముసేయఁ సాగిరి. ప్రకాశము తిశయించి పగటిభావము మరల నెలకొల్పె. మార్గము విశాలమగుచుండె. కొంతదవ్వు నడచుసరికి శిలాకల్పితభవనాంతరమొండు గానవయ్యె. మందిరమతివిస్తీర్ణముగలదిగానున్నను నలుతట్టుల శిలాపర్వతభాగములచే సురక్షితమగుచుండె. ఒకతట్టున సింహులువచ్చినబిలమార్గమును దానికభిముఖముగఁ దూర్పుదిశను బ్రకాశముప్రవేశించుచున్నద్వారమునుఁ దక్క మరియొండు రంధ్ర మాపర్వతకుడ్యములఁ గానరాదు. అట్టియనన్యగమ్యమైనరహస్యగేహమయ్యు, కిరాతులు దారులుగొట్టి తెచ్చిన ధనకనకాది వస్తువులెవ్వియు నందు గోచరమగుటలేదు. అందువస్తువులెవ్వియు గానరాక శూన్యగేహభావము పొడసూపుచుండె. పర్వతగుహనుండి వెలువడ యత్నించు సింహులామందిరమున వస్తుశూన్యత్వము గ్రహించక యే ప్రాచీదిశనున్న ద్వారము గాంచినతోడనె యతిశీఘ్రమున మందిరమతిక్రమించి బిలముఖముదాటి యవ్వలఁ బడిరి.

# నాలుగవ ప్రకరణము.

అయ్యో! సింహుల కష్టకాల మింకను గతించలేదుకాఁబోలును! ఉత్తరదక్షిణములకువ్యాపించి పాతాళమంటుచున్నకొండలోయ వారికిఁ బ్రత్యక్షమయ్యె. లోయకిరుతట్టుల మహారణ్యము గప్పియుండె. పాతాళగంగవలె నొక్కసెలయేరు స్వచ్ఛజలముల నుత్తరాభిముఖమై ప్రవహించుచుండె. జలసమీపస్థమైన మహావృక్షములుసహితము చిన్నచెట్లవలెఁ గాన్పించుచు నివ్వెరగొందఁజేయుచుండె. మందిరద్వారముఖంబునఁ జిన్నవాకలిగ నుత్తరదక్షిణములకు స్వల్పవిస్తీర్ణమగుస్థలము వ్యాపించియుండె. పాతాళమునకువ్యాపించిన యఖాతముఁ గాంచినచోఁ గన్నులు దిర్దిరందిరుగఁగలవు.

భయవిస్మయములు మనములఁబెనఁగొన సింహులు దీర్ఘయోచన లోమునింగినవారిగతి విశ్చేష్టులైరి. మార్గమరయుటకుఁగాఁబోలును దక్షిణమునకుజనిరి. కొండలోయ నిలువునదించుకొనిపోయి నిరంతరకంటకయుత లతానికుంజములఁగిక్కిరిసి యెడమీయకుండె. ప్రాగ్దిశనుమార్గమెయ్యదియు మున్నెగాంచలేకపోయిరి. ఉత్తరదిశఁ బర్వతాంచలమునకుఁబోయి చూడ వారినిరాశ లోనికఱంగి యుత్సాహతరంగమునకుఁ జోటిచ్చె. ఒక మనుజుఁడు దిగుటకుందగినమార్గముమాత్రము పర్వతము వెనుకతట్టునకుఁ గాన్పించె. దానిగుండ నొకరివెనుకనొకరు మెల్లన నడచుచుఁ గ్రిందికి

దిగుచుండిరి. అత్తెరువు నగము నొకయించుక వలఁగొని లోయకుమరలి సెలయేటిదరికి గొంపోవుదానివలెఁ గాన్పించె. మార్గమునకిరుతట్టుల ముండ్లపొదలు దట్టముగనల్లుకొని యగమ్యముగనుండె. గిరిప్రవాహమువైపునకు మార్గముమళ్లినతావు వారుసమీపించుసరికి నెయ్యదియొ యొకమూలుగు వారివీనులఁబడె. ఖడ్గములు దృఢముగఁబూని జాగరూకతతో నలుతట్టుల బరిశీలించుచు నడుగులిడిరి. దీనస్వరమువలె వినవచ్చె. ఘాతుకమృగమెయ్యదియుఁగాదని తలంచిరి. మనుజుఁడెవ్వఁడో బాధజెందుచుండెనటుల శబ్దస్వభావమునుబట్టి యూహించిరి. మలపుఁగొనినదారిఁ బ్రవేశించి ముందునకుఁ జూపులనిడిగించిరి. పాముపోయినదారివలె మెలికెలుగొనితిరిగినమార్గమున ననతిదూరమున నెవ్వఁడోపడియుండి మూలుగుచుండెను.

మనరాజపుత్త్రులు సమీపించి వానివీపుననాటియున్న బాణమును బట్టి పలాయితులయినకిరాతు లిరువురిలోనొకఁడని గ్రహించిరి. వనచరుఁడును శత్రువులఁజూచి యమితభయకంపితుఁడయ్యె. కన్నులుమోడ్చె. మూలుగుసన్నగిలె. సంగరసింహుఁడు వేగిరపాటున "సాహససింహా! కిరాతుఁడు మృతిఁజెందుచున్నట్టులుండె. శత్రువైనను నిట్టిస్థితిలో రక్షింపనర్హుఁడు. నాటినశరమూడదీయకుండుటచే మనదివ్యౌషధముఁ బ్రయోగించినచో జీవింపవచ్చునని తోఁచుచున్నది." అనితన నిలువుటంగీ సడలించి లోపలిజేబులోనున్నభరణి వెలికిఁదీసి దానిలోని నల్లగముద్దవలెనున్న యౌషధములోఁ గొంతదీసెను. ఆహా! వానినై పుణ్యము! శరముకడు మెలఁకువతో నొక్కింతయు నొవ్వకుండ వెలిపుచ్చెను. ఒక్కుమ్మడి

నుప్పొంగనున్న రక్తప్రవాహమునకడ్డముగ నౌషధములందెను. కరతలమున నొక్కిపట్టి రక్తబిందువు వెలువడనీయఁడయ్యె. చేరువను లతనున్న విశాలపత్రమొకండుద్రుంచి యలఁదినమందుపైనఁ గప్పిన తన రుమాలు గాయమునకుఁ జుట్టి బిగియఁగట్టెను. ఆకాలమున రాజపుత్రులు శస్త్రవిద్యయం దసమానులగుటయేగాక శస్త్రవైద్యమున గడునిపుణులను ప్రతీతిసంగరసింహుఁడు నెఱపిన వైద్యనైపుణ్యము గాంచినచో నిఁక నసత్యముగ నెంచక చరిత్రకారులు సత్యముగ విశ్వసించి తమ గ్రంథముల నిఱికించుకొందురు.

కట్టుబిగించిన కొలఁదిసేపటికి నాటవికుఁడు కన్నులుదెఱచి మరల నరమోడ్చెను. కరతలములు కదియఁజేర్చి మ్రొక్కును సూచించె. సాహససింహుఁడు మనసుకరఁగి "రాజపుత్రులు నిరాయుధులై పడియున్న గర్భశత్రునైన వధించువారుకారు. నీవలని భయములేదు. దయార్ద్రహృదయుఁడీ సంగరసింహుఁడు నీగాయమునకుఁ దగినమందు నలఁదినాఁడు. రక్తమెంతమాత్రము స్రవించుటలేదు. నీకణుమాత్రము ప్రాణభయములేదు. దుఃఖింపకుము." అనియెను.

సంగరసింహుఁడు "దైవకృపచే నౌషధప్రయోగమనుకూలముగ నివర్తింపఁబడినది. ప్రాణభయము తప్పినది. మమ్మిఁకశత్రువులని తలంపకు" మనునంతబాణహతుఁడు కన్నులువిచ్చి "బాబూ! దండము. ప్రాణముచేరినది. మీపాదాలఁబడితిని. దండము. దండము" అని కృతజ్ఞతావాక్యములు వెలిపుచ్చెను. రాజపుత్రులు వానికి మరల నభయముఁ

# ద్రౌపదీ దేవి చరిత్రము.

ద్రౌపదికి వివాహమైనది మొదలు పంచ[illegible]పురముననే యుండిరి. పాండవులు బ్రతికియుండిరనియు మత్స్యయంత్రమును గూలనేసినవాడర్జునుడేయనియు పాండవేయులకు ద్రౌపదిభార్య యయ్యెననియు వినినప్పుడు లక్కయింటిలో పాండవు లంత మొందిరని నమ్మి సంతోషముతోనున్న దుర్యోధనుని మనస్సెట్టులుండెనో యట్టి యసూయాపరుడును కపటబుద్ధియును నగు జనద్రోహులకే యెరుకగాక యెవ్వాని కెఱుక? అనిర్దాయుడగు దుష్టదుర్యోధనుడు మనస్సున నగ్నిరగులుచుండ జ్ఞాతులగు కౌంతేయులయెడగల యీర్ష్యయంతయు రవులుకొనగా సహింపజాలక పరితపింపసాగెను. మరల వారికేదైన గొప్పకీడు మూడఁజేయునందాక నామూర్ఖుడు నిద్రపోడు.

దుర్యోధనునికిని పాండవులకును వైరము పుట్టినది. పాండవులను కాంపిల్యపురము నుండి లేవగొట్టించి యేకాకులను జేయవలయుననియు పాండవులందరిలోను మహాబలిష్ఠుండగు భీముని రహస్యముగ నేమాయోపాయము చేతనైన తుదముట్టింపవలయుననియు తన మిత్రుడగు కర్ణునివలన నర్జునుని గెల్పింపవలయుననియు తక్కినపాండవుల సులభముగా వధియించి రాజ్యమంతయు నేకచ్ఛత్రముగా తానే యేలవలయుననియు తలపోసి యీతలపోత ముందుగా కర్ణునకుఁ దెలియఁజేసెను. కాని వీరాగ్రేసరుడగు రాధేయుడందుల కంగీకరింపలేదు. పాండవులనందరిని బహిరంగముగా రణరంగముననే నిర్జింపవలయుఁగాని దొంగతనముగ పొలియించుట యనుచితమని చెప్పెను. దుష్టుడగు దుర్యోధనుడంతతో నూరకొనలేదు. ధృతరాష్ట్రునకిదియంతయు తెలిపెను. అతండు నయితము సమ్మతింపక భీష్మద్రోణవిదురాదుల కీయంతయు నెఱింగించెను.

భీష్ముడును విదురుడును దూరదృష్టియు దూరాలోచనయును గలవారు. న్యాయశీలురగుటచే న్యాయపరాయణులైన పాండవేయులయందు పక్షముగలవారు. ఈయుభయులును దుర్యోధనుని యింటనున్నను కౌంతేయుల కెంతమాత్రము హాని జరుగఁగలదన్న విన్నను సహించియుండువారు కారు. ఏవిషయమైన వచ్చినపుడు ధృతరాష్ట్రునితో చెవినిల్లు గట్టుకొని పోరి ధర్మముల బోధించి యాతని చిత్తమును మరలించి పాండవుల కుపకారము చేయించుచుండువారు. ఇరువురును నీతివేత్తలు. జ్ఞాననిధులు. స్వతంత్రులు. దుర్యోధనుడు చేసిన దురూహా తెగనినియు నంతటి పాపకృత్యము వినరాదనియు తలపరాదనియు గట్టిగా మందలించి యాయుపాయమును నిలుపుచేయించుటయేగాక పాండవులు

ధర్మాత్ములనియు వారల నిదివరకే దుర్యోధనుడు బహుకష్టములఁ బెట్టించెననియు వారు దైవసహాయముగలవారలగుటచేతనే లక్కయింటఁబడి చావకుండ రాఁగలిగిరనియు లాక్షాగృహదాహకర్మము విన్న లోకులెల్లరు దుర్యోధనుని కురుకులంబును నెల్ల నిందించుచున్నారనియు వారిభాగము వారికిచ్చి యికనైన నాదరించుట న్యాయమనియు కీర్తిదాయకమనియు చెప్పి వారిని హస్తినాపురికి ధృతరాష్ట్రునిచేత రప్పించి వారి యర్ధరాజ్యమిప్పించుట కొప్పించిరి.

అంబికేయుడు భీష్మవిదురులుచెప్పిన నీతిని విని సమ్మతించి పాండవులను కొనిరమ్మని కొన్ని మణిభూషణములును చేలములును కానుకగానిచ్చి విదురునిఁబుత్తెంచెను. విదురుడు సంతోషించి పాంచాలదేశమునకరిగి ద్రుపదుపురమున రాజమందిరమునకు వెళ్లి యెల్లరును వినుచుండ ధృతరాష్ట్రునిసందేశమును పాండవులకు నివేదించెను. ధర్మరాజు ధర్మరాజు గనుక దుర్యోధనుడు చేసిన యపకారములను తలపక తన పెదతండ్రిపంపిన యాజ్ఞను శిరసావహించి మామయగు ద్రుపదునియొద్ద సెలవుగైకొని ప్రయాణమయ్యెను. ద్రుపదుఁడు తనకూరిమిబిడ్డ కనేకాభరణములును చీరలును సారెలును నిచ్చి యత్తవారింటికి పంపించెను. ధృతరాష్ట్రుడు పాండవులను కుంతి ద్రౌపదిని గౌరవించి తనమందిరమునందే యుంచెను. కొంతకాలమైన తరువాత పాండవులకర్ధరాజ్యము నిచ్చి యేలుకొమ్మని చెప్పెను.

అర్జునుడొకప్పుడు మయుడను గొప్పశిల్పికారున కొకమహోపకారమును చేసెను. అందులకు కృతజ్ఞుడై యాశిల్పి తన ప్రావీణ్యమంతయు వినియోగించి పాండవులకొక యపూర్వమైన మహాసభ నిర్మించి యిచ్చెను. పాండవులాసభయందు మహానందముతో కాలము బుచ్చుచుండిరి. ధర్మరాజాసభామందిరమునందే యుండి రాజ్యవ్యవహారములు చూచుకొనుచుండెను. ఒకనాడు నారదమహాముని పాండవులను జూచుటకై వచ్చి ధర్మరాజునుగూర్చి రాజసూయయాగము చేసినవారికి మహాఫలము కలదనియు దానిని చేయుటకై దేశములోని రాజులనందరిని జయించవలయుననియు నట్టికార్యము బలవంతులగు నలుగురు తమ్ములను గలిగియున్న నీకొక్కనికే సాధ్యమగుననియు దానినొనరించి కీర్తికాంచుమనియు ప్రోత్సాహపెట్టెను.

పాండవులందరును నంగీకరించిరి. శ్రీకృష్ణుడుకూడ చేయవలసినదనియే ప్రోత్సాహపరచెను. అంతట ధర్మరాజు పరాక్రమాఢ్యులైన తమ్ములను నలువురిని నాలుగు

దిక్కులకు బంపించెను. అనేకమహారాజులు సామంతులు ధర్మరాజు నాజ్ఞను శిరసావహించిరి. జరాసంధాదులగు కొందరుమాత్రము లొంగక యుద్ధముచేసి మడిసిరి. పిదప దేవేంద్రవైభవముతో జగమెల్ల పొగడ ధర్మరాజు రాజసూయయాగము చేసెను. ఆ యాగమునకు వచ్చిన రాజులెల్లరు పాండవుల దాతృత్వమును శౌర్యమును సుగుణములును స్తుతియింపసాగిరి. ఇవియెల్ల వినలేని దుర్యోధనుని హృదయము తెవులులేని వేదన నొందెను.

అయినను నతిసుందరమై యతివిచిత్రమై మనోహరమైన మయనిర్మిత సభామందిర విశేషములనెల్ల తనివిదీర చూచిపోవలెనెంచి దుర్యోధనుడు యాగము ముగిసినవెనుక కూడ కొన్నినాళ్లక్కడనే యుండెను. ఒకనాడాసభాభవనమును వీక్షించుచుండెను. అందలి వింతలేమని చెప్పుదును! నీలమణులచే నిర్మింపబడిన తావులును నీళ్లచే నిండిన ప్రదేశములును నొక్కరీతినే యుండును. కెంపులుచెక్కిన చోటులును చెంగలువలుగల కొలకులును నొకమాదిరిగనే కనుపట్టును. స్ఫటికములతో రచియింపబడిన గోడలును తలుపులు తెరువబడిన ద్వారములు నొక్కతీరుననె తోచును. ఆకారణమున దుర్యోధనుడొకచోట స్ఫటికశిలాభిత్తికను జూచి తలుపు తెరచియున్న ద్వారమనుకొని పోయి తలకు బొప్పి గలిగించుకొనెను. ఇంద్రనీలములు చెక్కిన ప్రదేశమనుకొనిపోయి యొకచోట నీటిలో దిగి వస్త్రములను తడుపుకొనెను. ఈరీతిగా నవమానము నొందిన దుర్యోధనుని దూరమునంజూచి పాండవులును ద్రౌపదియు చిరునవ్వులు నవ్వుకొనిరి. ఇది కనిపెట్టి దుర్యోధనుడు మరింత యభిమానముకలవాడయ్యెను. తనపరాభవమునకు హసియించిన పాండవులకును పాంచాలికిని నేదైన గొప్పపరాభవము చేయవలయునని సంకల్పించుకొని నిశ్చయించుకొనెను.

దుర్యోధనుడు హస్తినాపురమున కరిగిన యనంతరమునను పాండవుల వైభవము తలచియు లోకోత్తరవిచిత్రకరమైనవారి మయసభామందిరమును తలచియు నోర్వలేకయు తాను పరాభవము పొందినపుడు ద్రౌపదీపాండవులు నవ్వినపుడు తనకు కలిగిన లజ్జయు మానహానియు మరువజాలకయు తమకంటె నధికతేజోవంతులనియు నైశ్వర్యవంతులనియు నెల్లవారును పాండవేయులను పొగడు పొగడికలను వినివిని సహింపజాలకయు వారలయెడల నసూయయు నాగ్రహమును హెచ్చి పాండవులను మించిన కీర్తి గనకేల

రాలేదని విచారించుచు మనోవేదనచే కృశించుచు స్నానాహారములను వర్జించుచును మఱచి వెఱ్ఱివానివలె నుండెను.

దుర్యోధనుని వైఖరినిచూచి తండ్రియగు ధృతరాష్ట్రుడును మేనమామయగు శకునియు సంతోషములేక ఖిన్నుడవై యిట్లుండుటకుఁ గారణ మేమని యొకనాడడిగిరి. దుర్యోధనుండిట్లు తనమనోవ్యథకుఁగల కారణమును చెప్పుచున్నాడు. "పాండవులు చేసిన రాజసూయయాగమును చూచినప్పటినుండియు నాహృదయ మొక్కమాదిరిని మండుచున్నది. నాపరితాపమునకు హేతువును తెల్పెదను వినుడు. పాండవుల యైశ్వర్యముతో తులఁదూగెడు నైశ్వర్యము వెండిబంగారుకొండలుగల మహేశ్వరునికైనను ధననిధులుగల యక్షేశ్వరునికైనను లేదు. లోకమునందలి సకలదేశాధిపతులును నమూల్యములగు రత్నములు సువర్ణములు గజములు నశ్వములు రథములు నాందోళికలు మున్నగునవెల్ల కానుకగా తెచ్చి సమర్పించిరి. వారిమందిరములన్నియు రత్నములతోడను రజితకనకములతోడను నిండియున్నవి. ఆకానుకలన్నియు నాచేతులతోనే నేగ్రహించి కుప్పలుకుప్పలుగా పోసికనులార నచ్చెరువుగాఁ జూచి నాహృదయ మెరియుచుండ నేనెట్టు లోర్వగలను?

రాజాధిరాజులందరును పాములవానిముందర పడగలువంచిన సర్పరాజములవలె శిరములు వంచి దాసులై వినమ్రతతో ధర్మరాజుముందర నిలిచి చేయుచున్న స్తోత్రపాఠములు చెవులు చిల్లులుపడునట్లు చెవులార విన్న నేనెట్లు లసూయపడక యుండగలను? వారి కీర్తిలతలు దశదిశల ప్రాకినవి. వారల జయభేరులు దిగంతరములను మ్రోయుచున్నవి. పాండవుల యైకమత్యతయు ధర్మరాజునెడల తమ్ములకుగల భక్తివినయములును కృష్ణార్జునుల యన్యోన్యస్నేహమును చూచిన నేనెట్లు వ్యాకులత నొందకుండగలను?

అన్నిటికేమిగాని పాండవులపాలి భాగ్యదేవతయు వారితపఃఫలరాశియు వారికీర్తికారణమునునైన యాపాంచాలరాజపుత్రి యాసుగుణగణములును నాసౌందర్యలక్షణములును చూచిన నామనస్సున కక్కజమగుచున్నది. ఆహా! ఆకాంతారత్న మొక్కతెయే రాజసూయయాగమునకువచ్చిన రాజబంధువులను రాణివాసములను బ్రహ్మక్షత్రియ శూద్రులను మిత్రులను సమస్తసేవకులను నర్హరీతుల మర్యాదలొనర్చి యేలోపమును లేకుండ సహస్రనేత్రములతో కనిపెట్టి యందరును భుజియించినవెనుకనె తాను భుజియించుచు సన్మానించుచుండెను. వేయేల! ఆయజ్ఞమునకువచ్చినవారిలో ద్రౌపదిచే గౌరవింపబడి సంతసింపనివారుగాని ద్రౌపది సుగుణగణములను మెచ్చనివారుగాని లేరు.

ధురంధరులైన తమ్ములును సుగుణమణియైన సతీమణియు రాజనీతి విశారదుడైన కృష్ణుండు మొదలగు బంధుబృందములును బరివేష్టించియుండ నానాదేశాధిపతులు తెచ్చి యిచ్చు కానుకలును వందనములును నందుకొనుచు సుధర్మాసనస్థుడై స్వారాజ్యము నేలుచున్న మహేంద్రుని వైభవమును స్ఫురింపఁజేయుచు నవరత్నసింహాసనమున ఠీవిమెయి గొలువున్న ధర్మరాజు ప్రాభవమును భాగ్యమును మహైశ్వర్యమును వర్ణించిచెప్పుటకు శేషుండు కావలయును. ఆయాగకాలమున ధర్మరాజు చేసిన దానములను దానధారా ప్రవాహజనితములైన యేరులే వేయినోళ్ళఘోషించుచున్నవి. మయసభావిచిత్రవిశేషములను దెలియ దేవునికైనఁ దరముగాదు. అన్నదమ్ములబిడ్డలమయ్యును వారలంతటి యైశ్వర్యముతో నుండ చక్రవర్తిపుత్రులమయ్యును మేమింత హీనముగా బ్రదుకగలమా! అకటా! ధర్మరాజు ప్రభావము ద్రౌపదిమహిమయు తలచుకొనినకొలఁది నామేను కంపమెత్తుచున్నది. వీనికన్నింటికిని తోడు మనోహరమయసభావిచిత్రవిశేషవీక్షణసమయమున ద్వారములను గానక స్ఫటికపు గోడలపైబడినప్పుడును నింద్రనీలమణిమయ ప్రదేశములని తలంచి జలమయ ప్రదేశమునదిగి వలువలు తడుపుకొనినప్పుడును ద్రౌపదియు పాండవేయులును పరిభవింపఁదగినవానినైయున్న నన్ను జూచి హసించి మరింత పరిభవించిరి. ఆయవమానశల్యము గాఢముగా నాహృదయమున నాటి నన్ను వేధించుచున్నది. ఏయుపాయముచేతనైనను పాండవుల యైశ్వర్యమంతయు నపహరించి వారిని పరాభవించి దీనులనుచేసి వారికీర్తికాంతను మసము చేసినఁగాక నాపరాభవాగ్ని చల్లారదు. నాకు నిద్రపట్టకున్నది. నాహృదయము కుములుచున్నది. మీరు నాక్షేమము కోరువారేని మంచియో చెడ్డయో నాకోరిక నెరవేర్పుడు. అని చెప్పి విచారించెను." అప్పుడు శకుని యిట్లనియెను.

సుయోధనా! దీనికై యింతచింతనొందనేల? నీమనోరథమును నిముషములో నెరవేర్చెదను. మాయజూదములో నన్ను మించువారెవ్వరును లేరనియు ధర్మరాజునకు జూదమునందభిలాష మెండనియు నెఱుగుదువు గదా! పాండవుల నిచ్చటికి పిలిపించి జూదమున వారి నోడించి వారి యైశ్వర్యము సమస్తము గెల్చుకొందము. దుఃఖింపకుము. అని యోదార్చెను. ధర్మరాజు నిజముగా ధర్మరాజేయని యెఱిగియుండుటచేతను తమ్ముని బిడ్డలగుటచేతను తండ్రిలేనివారగుటచేతను ధృతరాష్ట్రునకు పాండవులపై నెంతప్రేమయు

దయయు నున్నను నదియంతయు పుత్రమోహమువలన దుర్యోధనుని దుండగపునాటలకైన నామరాజజాలమందుటచే నిష్ఫలమగుచున్నది. భీష్మవిదురాదులు ధర్మరాజునిచే ద్యూత మాడించుట కెంతమాత్రము నిష్టములేదు. అయినను శకునియు దుర్యోధనుడును నాప్రయత్నము మానినవారుకారు.

పిదప పాండవులు సమర్యాదగా హస్తిపురమునకు రావింపఁబడిరి. వచ్చిన పాండవులను వారి ధర్మపత్నియగు ద్రౌపదిని ధృతరాష్ట్రుడు మొదలగు వారందరును నుచితముగ గౌరవించిరి. ద్రౌపది సుగుణములను గాంధారియు నామె కోడండ్రును బహు రీతుల శ్లాఘించిరి. దుర్యోధనుని రాణియు సాధ్వీరత్నమునునైన భానుమతియు తన తోడికోడలగు ద్రౌపదిని నత్తగారగు కుంతిని బహు వినయముతో నాదరించి గౌరవించి పూజించెను. ఈప్రకారము కొన్నిదినములు సంతోషముగా నడచెను. కౌరవులు పాండవులతో నతిస్నేహముగా వర్తిల్లుచుండిరి.

దుర్యోధను డొకనాడు పాండవుల పాలిటి శనియనదగిన శకునినిగూడి పాండవులతో నొక రమణీయద్యూతమందిరమునకుఁ జనుదెంచి కాలక్షేపమున కొక్కింత జూద మాడుదమాయని ధర్మరాజు నడిగెను. జూదము సప్తవ్యసనములలో నొక్కటియగు. జూదము పాపహేతువును కష్టకారణమును దుఃఖదాయకమును నని యెఱింగిన వాడగుటచే మొదట ధర్మపుత్రుడంగీకరింపలేదు. కాని శకుని మొదలగు వారలందరును ప్రోత్సాహపరచుటచేతను దుర్యోధనుడు బలవంతపెట్టుటచేతను ధర్మరాజు సమ్మతింపవలసి వచ్చెను. బుద్ధి కర్మము ననుసరించి యుండును గదా!

దుర్యోధనుని పక్షమున శకుని యాడుటకు నిశ్చయింపబడెను. ధర్మరాజొడ్డిన పందెమెల్ల శకుని మాయానైపుణ్యముచే గెల్చుకొనఁ జొచ్చెను. ధర్మరాజు ద్యూతఖేలనమునందతి కుశలుఁడే యైనను శకునివలె మాయోపాయము లవలంబించుట కిష్టపడక న్యాయమునే యనుసరించు స్వభావము గలవాడు. సత్యమే నిల్చుననియు ధర్మమే వర్ధిల్లుననియు న్యాయమే జయించుననియు నీతియే రక్షకమనియు త్రికరణశుద్ధిగా నమ్మి పేరుచేత మాత్రమే గాక ప్రవర్తనముచేతఁగూడ ధర్మరాజు ధర్మరాజను పేరు కాంచెను. అతడట్టి యమృతస్వరూపుడగుటచే దైవమును నమ్మి న్యాయబుద్ధితో నాడుచుండెను. అన్యాయము మొదట గెలిచి కొంతకాలము విజృంభించుట నైసర్గికముగదా! ధర్మరాజు పందెముగా నుంచిన ప్రతివస్తువును నోడుచుండెను. శకుని గెల్చుచుండెను.

ఓడిపోయిన కొలదిని నభిమానమును పట్టుదలయు హెచ్చుచుండుటయే గాక చుట్టును నున్న దుర్యోధనపక్షమువారు హెచ్చరించుచుండుటచే పరవశుడై కాలవశమున ధర్మరాజొడలు తెలియక తనరాజ్యమును తుదకు తమ్ములను తన్నుకూడ నొడ్డియోడి పోయెను. దుర్యోధనునికింకను తృప్తి తీరక ధర్మరాజును పురికొల్పి యాడుమనెను. ధర్మరాజు దీనుడై యొడ్డుటకేమియు నాస్తి లేనప్పుడేమి యాడుదునని సిగ్గుతో ననెను. నీ భార్యయగు ద్రౌపది నీసొత్తుగాదాయని దుర్యోధనాదులుత్సాహపెట్టిరి. బుద్ధిని జ్ఞానమును గోల్పోయిన ధర్మరాజు ద్రౌపదినికూడ నొడ్డి యపజయమునే పొంది సంపూర్ణ దీనత్వము నొందియుండెను. దుర్యోధనుడు సంపూర్ణానందము నొందెను. పాండవపక్షులగు విదురాదులు ఖేదపడిరి.

అనంతరమున రాజ్యగర్వమున కన్నుగానక దుర్యోధనుడు విదురుని పిలిచి నీవు పోయి మానూతన దాసియగు ద్రౌపదినిటకు తీసికొనిరమ్ము. దానిచే పనులు గొనవలయును. అని చెప్పెను. అంతట విదురుండు దుర్యోధనుని దుర్వాక్యములకును దుష్ప్రవర్తనమునకును నసహ్యతయు క్రోధమును చెంది యైశ్వర్యమదంబున నంధుండవై యున్న నీవు మంచిచెడ్డలెట్లు కాననేర్తువు. నీకిట్టి దుర్బుద్ధి తగదు. మాయాద్యూతకుడవగు నీమామచేత నమాయికుడగు ధర్మరాజు నోడించుటయే గాక తగని దౌర్జన్యమునకుగూడ దిగుచుంటివా! నీదురాలోచనమునకును నీదుష్టవర్తనమునకును తగినఫలము ననుభవించెదవులే, యని గట్టిగా మందలించి యాయకార్యమును చేయఁజాలనని నిరాకరించెను.

దుర్యోధనుడంతటితోనైన తనదుష్టయత్నము మానలేదు. ప్రాతిగామియను వానిని పంపి ద్రౌపదికి తనయానతిని తెలియపరచెను. ధైర్యవతియు బుద్ధిమంతురాలును నగు ద్రౌపది యావార్త విని దుఃఖించుచు కూర్చుండక గంభీరతను వహించి ప్రాతిగామి కిట్లనియెను. ఓయీ! ధర్మరాజు ముందుగా తానోడిపోయి పిమ్మట నన్నోడిపోయెనా ముందుగ నన్నోడిపోయెనా తెలిసికొని రమ్మని పంపించెను. ధర్మరాజే ముందుగ నోడిపోయినయెడల ద్రౌపదికి నాతనిపై నధికారములేదు. తాను సభకుపోయినయెడల దుస్స్వభావులగు కౌరవులేదైనను పరాభవము చేయక మానరని యూహించి తననేర్పువలన న్యాయనిర్ణయముగాని యుపాయమున నాయాపద తప్పించుకొన దలంచి యీయుపాయము పన్నెను. ఆహా! పాంచాలికుశాగ్రబుద్ధి యెంతయున్నతమైనది! ద్రౌపది పంపిన వార్త

మానమును విని దుర్యోధనుడు సభవారిచేతనే యీసంశయము తీర్చుకొనవచ్చును; ఇప్పు టికి దప్పురి మగల వార్త పంపించెను. ద్రుపదపుత్రి రాజసభకు రప్పింపబడెను.

ద్రుపదనందని దుర్యోధనుని సభాస్థానమునకువచ్చి సభ్యులకు కొంచెము దూరముగా నిలిచి యుండి సిగ్గున తలవంచుకొని యింకేమి పరాభవము తనకు రానున్నదోయని భయపడుచు న్యాయమునే నమ్మియుండెను. పాండవులు తమ పత్నియట్టి మహాసభకు గాయులచే పిలిపింపబడుట యెంతయు అవమానకరముగా నున్నను ధర్మమునకు బద్ధులై యేమియు ననజాలక సిగ్గున తలలువంచి యూరకుండిరి. అంత దుర్యోధనుడు తమ్ముడైన దుశ్శాసనుని చూచి దుశ్శాసనా! ద్రౌపది క్రొత్తయగుటచేత సిగ్గున కాబోలును దూరమున నిలిచియున్నది. నీవు పోయి యిటుతీసికొనిరమ్ము. అని యాజ్ఞాపించెను. కుటిలమైనయా వాక్యము విని లవలేశమైనను హాని కలుగకుండ సభాప్రియమున గాంధారీదేవి యంతఃపురమునకు పరుగెత్తి పారిపోయెను. దుశ్శాసనుడు వెంబడించి పరుగెత్తుకొని పోయి ద్రౌపదిని పట్టెను. అతడు తన్నుపట్టవచ్చునాన్నని యెఱింగి యజ్ఞసేని దుశ్శాసనితో నిట్లనియెను. ఓయీ నేను రజస్వలనైయున్నదానను. దగ్గఱగా రాకుము. అని చెప్పి పుల్లచెంగటి కడిమ్మివలె గడగడ వణంకుచు నిలిచియుండెను. దుష్టులకు మంచి చెడ్డలు లేవు గదా! దుండగుండగు దుశ్శాసనుండు ద్రౌపది కిట్లనియెను.

కాంతా! నీవు రజస్వలవైనను నిన్నీసమయమున పట్టుకొనక మానను. మాయన్నగారి యాజ్ఞను నెరవేర్చక యూరక వెళ్లువాడనుకాను. అని వెండ్రుకలను పట్టుకొనెను. సిగ్గును బిడియమును లేక పరపాపియుడై మహాపతివ్రతయు స్త్రీరత్నమును ద్రుపదపుత్రియపుత్రికయు సుగుణశీలయు మాననీయురాలును నగు పాంచాలనందినియు నైన తలవక రజస్వలయగుటచేత కూడ ముట్టరాదని విడువక కొప్పుపట్టుకొని బలవంతముగా సభకీడ్చి తెచ్చెను. అక్కటకటా! పాండుమహారాజునకు కోడలును మహావీరులును బలశాలురును నగు పాండవులకు ధర్మపత్నియు ద్రుపదమహారాజునకు కూతురును పతివ్రతాతిలకమును నగు ద్రౌపదీదేవికే మహారాజులు మహావీరులు వృద్ధులు పండితులు ధర్మజ్ఞులు ననేకులు గలిగిన మహాసభలలో పరాభవముగుచుండ నిక సామాన్యస్త్రీలకు మానరక్షణ మెట్లు జరుగును. దుష్టులవల్ల నెట్టి యధిపులకైనను నెంతటి సాధువులకైనను హాని కలుగక మానదు కదా!

యేమి? ఇప్పటివాళ్ళు పూర్వపువాళ్లు చెప్పిన అబద్ధములలో వెయ్యోవంతైనను ఆడలేరు.

సీతా—ఆకాలమునేదు? ఈకాలములేదు? పూర్వము పార్టీలు ప్లీడరంటె దేవునిగానెంచి భక్తితో సర్వస్వము వాళ్ళచేతులలో పెట్టిపోయేవాళ్ళు. ఇప్పుడు లా బుక్కులన్నియు తెనుగులోనికి వచ్చినవి. పార్టీలు తెనుగుమీరిపోయినారు. అందువల్ల కానిడబ్బుకాడనుంచి లెక్కచెప్పమని ప్లీడరును పీక్కుతింటారు. రూల్సుకూడా ఖచితముగానే యున్నవి. గాని పూర్వపు సంపాదనలు యిప్పుడు రావు.

మృత్యు—విూరాలభిప్రాయమేమో చెప్పినారుకారు.

సీతా—ఈరోజులలో బి. యల్. ప్యాసుచేసి ప్లీడరీ రావడముకన్న తెలివితక్కువ గనపడలేదు. ఏదివిద్యాలోకైనా వెళ్ళితే రెండేళ్ళలో యేమేజస్ట్రేటు ఉద్యోగములోనికో రావచ్చును. నెలకు నూరో నూటయేబదియో జీతము వస్తుంది. పైగా అధికారము గౌరవము ఉంటాయి.

రంగ—ఆయుద్యోగములలో మాత్రము గౌరవము లున్నవా? ఒకపిటీషనుతో ఉద్యోగస్తులకుట్రాన్సఫర్లు. ఉన్నఊళ్లో ఉండనివ్వరు. ఎంత కష్టములు వచ్చినను వెళ్ళిపోవుటకువీలులేదు. ఏలంచమో తింటెగానియెక్కువడబ్బు దొరకదు. న్యాయముగా నుండేవాడ్కి గుమస్తాగానున్న కాలములో చేసిన అప్పులు పెద్దయుద్యోగములలోనికివచ్చిన తర్వాత తీర్చుటకే సరిపడును. అందులో కొందరు గుమాస్తాగానున్నప్పుడు బల్లక్రిందనుంచి అధికారమువచ్చిన తరువాత నెత్తిమీద చెయ్యపెట్టి ప్రజలను పీడించి ధనము నార్జించుచున్నారు. వీలుతప్పితే ఉద్యోగములోనున్న వడిదుడుకు ప్లీడర్కు లేనేలేదు.

మృత్యు—నిజమే! ఉద్యోగస్తులకు పూర్వపు గౌరవము యిప్పుడు లేనేలేదు. పూర్వము తహశీలుదార్లు, కలక్టర్లు వస్తూవున్నారంటె బాజాభజంత్రీలతోను, స్వస్తివాచకములతోను, ప్రతియూళ్లో యెదురువె

ళ్లి తీసికొనివచ్చి కై వారులుచేసేవారు. ఇప్పుడువాళ్లు ఊళ్లోకి ఎప్పుడు వచ్చి
నది పోయినది ఎవ్వరికి తెలియదు. తహశ్శీలుదారంటె ఒక పెద్దకరణము.
పూర్వపు ఉద్యోగస్థులకు దేవబ్రాహ్మణభక్తి యెక్కువ. ఏవూరువెళ్లితే
అక్కడ సంతర్పణలు సమారాధనములు దేవతోత్సవములు చేయించే
వారు. దేవబ్రాహ్మణులకు మాన్యము లిప్పించేవారు. ఇప్పుడు హరించడమే
గాని యిప్పించడము లేదు. బ్రహ్మద్వేషము ఎక్కువ.

రంగ—శాస్త్రిగారు! మనశర్మగారి మాటలకేమి ఆయన మా
త్రము ప్లీడరీచేయుటలేదా! సంపాదించుటలేదా! మీఅబ్బాయిని ఆరు
మాసములలో నేను తయారు చేస్తాను. నాదగ్గర అన్నిగ్రంధములు ఉన్న
వి. ఇప్పుడన్నీ కనుక్కోనక్కరలేదు. క్రమముగా పార్టీలతో పరిచయ
ము కలగవలెను. తర్వాత ఆయనే అన్ని గ్రంధములు తెప్పించుకోగ
లడు. త్వరలో పట్టా పుచ్చుకొని రమ్మనండి.

సీతా—శాస్త్రిగారు మాకోర్టులో ప్లీడర్లు అనేక తరగతులున్నా
రు. కొందరు ఫలహారాలవారు, కొందరు నిలహారాలవారు, కొందరు
మాధ్యమికులు, కొందరు వాయుభక్షులు, కొందరు పర్ణభక్షులు, కొందరు
సర్వభక్షకులు. మీవాడు కూడా ఎందులోనో ఒకదానిలో చేరతాడు.
రమ్మనండి.

మృత్యు—చిత్తము అమావాస్యవెళ్లిన విదియనాటినుంచి వస్తా
డు. మీరంతా అభిమానముంచండి. (అందరు నిష్క్రమించుచున్నారు.)

# న్యాయవాది విలాసము.

## ద్వితీయ గుచ్ఛము

రంగము—నవనాగరికపురము:—కోర్టుహాలులో ప్లీడర్ల మందిరము.

[ముష్టి నీలకంఠంగారు పచారు చేయుచుండగా యేజంటు—మాయల మల్లయ్యగారున్ను పార్టి పిశినిగొట్టు పేరిశెట్టియు ప్రవేశించుచున్నారు.]

మల్లయ్య—పేరిశెట్టి! అల్లాచూడు.

సీ॥ నిమ్మకాయలనిల్పు నిక్కైన మీసముల్
మాటికి కొనగోట మీటుకొనుచు
నాజానులంబియౌ నల్పాకకోటున
ప్రక్కజేబున చెయి గ్రుక్కుకొనుచు
కోదమ తుమ్మెదపింఛ నదలించు గిరజాలు
తలపాగ వెనుకను నిలుపుకొనుచు
గోచిచెంగున వెక్క, కుచ్చెళ్ల చే ముందు,
బడిబడి మార్గంబు దుడుచుకొనుచు॥

గీ॥ తనదు 'వాది' మాటికి దడుముకొనుచు
ధరణి బూట్సుతో మాటికి దన్నుకొనుచు
కోర్టుచుట్టును దిరిగెడు గోటుబూడ
క్రొత్తప్లీడరుగా దోచె చిత్తగుందు॥

పేరి—అయ్యా! మల్లయ్య బాబు! నాకు అల్లాగేతోచుచున్నది. ఈయన కొత్తాయనైతే నవకశ్రేరం పడుతుందేమో సూడండి.

మల్ల—ఓలితక్కువని గ్రుడ్డిదానిని పెండ్లియాడితే రోజుకు ముప్పదిమూడు కుండలు పగలగొట్టిన దనుసామెతప్రకారం తక్కువ ఫీజుకు క్రొత్తప్లీడర్లకిచ్చి కేజు తగలవేయించుకొంటావాయేమి?

వేరి—అయ్యబాబూ! మాటకుముందు తగలవేయడం యెందుకయ్యా! శుభం పల్కుమంటె పెల్లికూతురు ముండయెక్కడ నున్నదన్నట్లు ఎవరినైనా ప్లీడర్ని పెట్టి యువారం నడిపించమంటె యీలా అంటారేమండి.

మల్ల—(తనలో) ఈ శెట్టి పట్టిపిశినిగొట్టు. వీణ్ని దగ్గరనుంచుకొని మనము ఫీజుమాట్లాడకూడదు. వీణ్ని యీచెట్టుక్రింద కూర్చుండపెట్టి వెళ్లెదను. (ప్రకాశముగా) నీవు యిక్కడ కూర్చో! నేను మాట్లాడి వస్తాను. (క్రొత్తప్లీడరుగారి వద్దకుపోయి) అయ్యా! నమస్కారము.

నీల—ఆకాశము వంక జూచుచున్నాడు.

మల్ల—అయ్యా! నమస్కారము.

నీల—ఏమి (అనుచున్నాడు.)

మల్ల—అయ్యా! నమస్కారము. తమదేయూరండి.

నీల—ఏమి! నాదేయూరైతే నీకెందుకు.

మల్ల—ఏమీ లేదండి. తమ పేరెవరండి.

నీల—ఏమి! నాపేరుతో నీకేమిపని?

మల్ల—అయ్యా తమకేమి యుద్యోగం అండి!

నీల—యస్. అట్లాఅనుగు! బి.యే, బి.యల్, హైకోర్టు వకీలు మద్రాసు. నీవు యెందుకు వచ్చినావు.

మల్ల—తమ దర్శనమునకేనండి.

నీల—ఎందుకు

మల్ల—తమ దర్శనముకేనండి?

నీల—అవునయ్యా! నాదర్శనమయినదికాదు! ఏమి పని.

మల్ల—తమరీమామిడిచెట్టుక్రిందకు వస్తే కొంతరికార్డు చూపించవలెను.

నీల—టుష్! నేనేమి చెట్టుక్రిందప్లీడరు ననుకొన్నావాయేమి? బి.యే, బి.యల్, హైకోర్టు వకీలు మద్రాసు అని ఎరుగవు.?

మల్ల—చిత్తము. ఎరిగనండి. ఒక్క లాపాయింటు విషయమై అడగవలెనండి.

నీల—మంచిది ఏమిటో అడుగుము.

మల్ల—ఈకాకితములు చూడవలెనండి.

నీల—(గడియారము చూచికొని) అయిదునిమిషములలో నీకేజు అంతాచెప్పు. నీకు కావలసిన లాపాయింట్లు చెప్పుతాను.

మల్ల—చిత్తము? ఈకేజు యిప్పటికి రెండుసార్లు హైకోర్టుకు వెళ్లివచ్చినది. ఈపార్టీలకు యీతవులు 17 ఏళ్లనుంచి యున్నవి. ఇప్పుడు లిమిటేషను పాయింటుమీద యీకోర్టుకు రిమాండై వచ్చినది. ఇందులో తమరు పనిచేయవలెను.

నీల—ఏమిటి ఆలిమిటేషనుపాయింటు?

మల్ల—అంతా ఇంగ్లీషునవున్నది. ఇది సవాలకుగ్రంథం ఉన్నది. దీనిని గురించి అలాయిదాగా దావా దాఖలుకావలసి యున్నది. అందులో వకాల్తునామా తమకే యిప్పిస్తాను. యీరిమాండు కేజులోమట్టుకు తమరు పనిచేయవలెను.

నీల—అసలుపాయింటు ఏమిటి? అదిచెప్పకుండా ఈసోదిఅంతా యెందుకు?

మల్ల—ఉబ్బే! యిందులో సోదియేమున్నది? ప్రతివాది మేజరని వాది వాదము. కాదని ప్రతివాదివాదము.

నీల—ఇది ఫాక్టు ఇందులో 'లా' పాయింటు ఏమికలదు. అనవసరముగా నాకైమంతా పాడుచేస్తావేమిటి?

మల్లు—అదిసరే. అంతమట్టుకు ఫాక్టేకాని మయినరుపేర మయినరు వ్రాసియిచ్చినాడు. అదిచెల్లుతుందా?

నీల—వ్రాసియిచ్చినవాడు మయినరైతే పనికిరాదు. వ్రాయించుకొన్నవాడు మయినరైతే పర్వాలేదు. ఆ! ఉండు! ఉండు!! కాదుకాదు! వ్రాయించుకొన్నవాడు మయినరు కాగూడదు. ఆ! ఉండు! ఉండు!! అయినను పర్వాలేదు. దీనిని గురించి తీర్పులు చాలావున్నవి. మాయింటికివస్తే చూచిచెప్పతాను.

మల్లు—చిత్తము! ఉభయులు మేజర్లేయని సాక్ష్యము తీసికొని వచ్చినాము. అది తనిఖీచేయించండి? లాపాయింటును వాయిదా పుచ్చుకోవలెను.

నీల—సరే. ఫీజుమాట చెప్పు.

మల్లు—స్వల్పసంగతండి. పనిఆట్టేలేదు.

నీల—అసలు దావామొత్తం యెంత?

మల్లు—అసలు వేయిరూపాయలకు దావాఅండి. అది అంతా విచారణఅయిపోయింది. మయినార్టీవిషయమై మాత్రమే రిమాండు అయినది.

నీల—మాకు రెగ్యులర్ ఫీజు రు 50 లు అవుతుంది. అవియిస్తే మాట్లాడు. లేకపోతే లేదు.

మల్లు—పార్టీ పేదవాడు. ఇదివరకు చాలాడబ్బు వ్రయమైనది. కొంచెముకనిపెట్టి సెలవివ్వవలయును.

నీల—సరే. అందులో సగముఫీజు యిచ్చుకోమను.

మల్లు—చిత్తము. అంతమట్టుకు తాకలేము. అనుగ్రహించవలెను. పార్టీ పెద్దషాహుకారు. ఇలాని వ్యవహారము లు చాలా ఉంటూఉంటాయి. ఇది ఒకమోస్తరుగా పోనీయండి.

నీల—నాతో అనవసరపు ప్రసంగములు చేయవద్దు.

(అంత రంగయ్యగారు ప్రవేశించుచున్నారు.)

రంగ—గుడ్ మార్నింగు మిస్టర్ నీలకంఠం. డిడ్యూ జాయిన్ అవర్ బార్.

నీల—అలో. గుడ్ మార్నింగ్ మిస్టర్ రంగయ్య. థాంక్ యు. ఐ హేవ్ జాయిన్డ్ ది బార్ టు డే.

రంగ—మీనాయనగారికీ నాకు చాలాకాలమునుంచి ఫ్రెన్డ్‌షిప్ ఉన్నది. మనమంతా ఫ్రెండ్సుగా నుండాలి.

(రహస్యముగా) ఈమల్లయ్య చాలా ‘లిటిగెంటు’ వీనితో పరిచయము కలగజేసికొనుము. (ప్రకాశముగా) నీలకంఠంగారు! ఈమల్లయ్యగారు చాలా ఘరానామనిషి. పలుకుబడిగలవాడు. ఈయన నా ... లా కాతాలు వస్తాయి.

నీల—అయ్యా! ఇతను లాబొటా?

రంగ—అవును. (అని లోపలికిపోవుచున్నాడు.)

నీల—అయ్యా! మీరు లాబొటుఅయితే నాతో మాట్లాడవద్దు.

మల్లి—అయ్యా! లాబొటు అంటే అర్థమేమిటండి?

నీల—వ్యాజ్యాలే జీవనముగా పెట్టుకొని పార్టీలచేత తప్పుడు సాక్ష్యములు, తప్పుడు కేసులు తెప్పించేవాడు.

మల్లి—అన్నా. నేను అట్లాంటివాడను కాను. నాకు యీనాముల వల్ల జీవనం. ఎవరయినా సలహాకోరి తీసుకొనివస్తే వస్తాను. నేను యేజంటును.

నీల—మీరు రెకగ్నైజుడు యేజంట్లా?

మల్లి—అంటే యేమిటి?

నీల—లా ప్రకారం యేర్పాటుచేయబడిన యేజంట్లా?

మల్లి—కాద... ...లవల్ల పరిచయము... యేర్పరచుకొనబడిన యేజంట్లము.

నీల—టస్!

మల్లి—ఈ... ...వేయవలెను. పార్టీ 5 రూపాయలుఫీజు యిచ్చుకొంటాడు. గెలిస్తే యితనికాతా అంతా మీదగ్గరనే వుంచుతాను.

నీల—(గుమస్తా భైరవమూర్తి వంకచూచి) ఏమయ్యా! ఈయనఅనేమాటలు విన్నావా?

భైర—విన్నాను. ఆయన ఈవైపులకు చాలా (ఇన్ఫ్లుయన్సు) పలుకుబడిగలవాడండి.

నీల—బి.యే.బి.యల్ హైకోర్టువకీలు పదిరూపాయలకు తక్కువకు పనిచేయకూడదని చెప్పు.

మల్లి—చిత్తము. తమరు పెద్దచూపుచూస్తే యేలాగ కోర్టులో ముగ్గురు బి.యే.బి.యల్ లు వున్నారు. ఒకరు రెండువేలరుుదావాలో పదిరూపాయలఫీజు పుచ్చుకొన్నారు. మరియొకరు ఊరిచేసి పెట్టుబడికూడా పెట్టినారు. మూడవవారు రు1000 కేజులో రు 20 ఫీజు గెల్చినతరువాత యిచ్చేపద్ధతిని ఒప్పుకొన్నారు.

నీల—టస్! ఆలానేనుపనిచేయను. పోండి

మల్లి—(కోపముతో) పోండి! పోండి! అంటారేమిటండి? ఈలాగైతే కేజులువస్తాయా? పోనీలెండి మరియొకరిదగ్గరకు వెళ్ళెదను.

భైర—మల్లయ్యబాబు! మీరుకోపపడకండి. ఆయనకొత్తగావచ్చినారు. ఇక్కడరివాజు లాయనఎరుగరు. మీరాయిష్టమువచ్చినంతయిప్పించండి. నేనుపనిచేయిస్తాను.

నీల—నో! నో! నాకుయిూరిమేంటులో అధమము రు 12 లు ఇస్తేనేకాని ఆలాచూడను.

| ఇం॥ తేదీ | తిథి | వారం | 1912 సం॥ అక్టోబరు నెల పరీధావి సం॥ భాద్రపదం, ఆశ్వయుజం. |
|---|---|---|---|
| 1 | 5 | మం | పం 24-26, కృ 3-14, రావి 12 24. |
| 2 | 6 | బు | ష 20-58, రో 1-35, వ్యా 57-49, దివ 15 4. |
| 3 | 7 | గు | స 16 31, ఆర్ద్ర 55-57, రావి 19 3. |
| 4 | 8 | శు | అ 11-20, పున 52-34, దివ 24 16. |
| 5 | 9, 10 | శ | న 5 50, దశ 44 3, పుష్య 48 12, దివ 11 3. |
| 6 | 11 | ఆ | ఏ 53 46, ఆశ్లే 44-6, సిద్ధ 4-20, దివ 18-4, చి 3 కు 41-40. |
| 7 | 12 | సో | ద్వా 47-50, మఖ 40-0, దివ 12 3, రావి 29-20. |
| 8 | 13 | మం | త్ర 42-14, పుబ్బ 36-30, శేషః 2-33, రావి 23-53. |
| 9 | 14 | బు | చ 37-0, ఉత్త 32 43, రావి 23-21, చి 3 బు 0-19. |
| 10 | 30 | గు | ● అమా 2-30, హ 29-50, రావి 20-14. (మహాలయ అమావా |
| 11 | 1 | శు | శు॥ ప్రి 28-57, చి 28-7, రావి 12-31. (నవరాత్రి ఆరంభం) స్య) |
| 12 | 2 | శ | ద్వి 26-9. స్వా 27-3, రావి 11 49. |
| 13 | 3 | ఆ | తృ 24-39, విశా 27-15, రావి 8 15. |
| 14 | 4 | సో | చ 24 23, అనూ 28-38, రావి 13-58. |
| 15 | 5 | మం | పం 25 22, జ్యే 31-12, విషుంశూన్యం. |
| 16 | 6 | బు | ష 27-38, మూ 35-3, రావి 1 39, చిత్త 3 ఘః 39-35, వి 4 శు 32-22. |
| 17 | 7 | గు | స 31-5, పూషా 40-0, ది 1-1. |
| 18 | 8 | శు | అ 35-28, ఉషా 45-44, దివ 1 54, రావి 27-45. |
| 19 | 9 | శ | న 40-4, శ్ర 52-4, ధృ 6-33, శేషః 1-10. (ఆయుధపూజ) |
| 20 | 10 | ఆ | ద 45-52, ధని 58-54, దివ 3 12. (విజయదశమి) |
| 21 | 11 | సో | ఏ 58-16, శత 60 10, దివ 19-48. |
| 22 | 12 | మం | ద్వా 55-37, శత 5-17, దివ 22 45. |
| 23 | 13 | బు | త్ర 59-8, పూభా 10 50, రావి 7-14 |
| 24 | 14 | గు | చతు 60-10, ఉభా 15 22, రావి 18 11. |
| 25 | 14 | శు | చ 1 45, రేవ 18 48, విషుంశూన్యం. |
| 26 | 15 | శ | ○ పౌ 2-52, అశ్వ 21-2, దివ 10-33, రావి 16-34, వి 4 బు 45-44. |
| 27 | 1 | ఆ | కృ॥ ప్రి 2 40, భర 21-58, రావి 23-11. |
| 28 | 2, 3 | సో | ద్వి 1 16, తృతీయ 58-21, కృ 21-47, విషుప్యభాగః |
| 29 | 4 | మం | చ 55-51, రో 20-34, దివ 0-59, రావి 5 24. |
| 30 | 5 | బు | పం 50-44, మృ 19-33, రావి 9-56. |
| 31 | 6 | గు | ష 45-42, ఆర్ద్ర 15-38, రావి 15 12. |

# గ్యారంటు బంగారు లక్ష్మీపల్లకాసులు

ఈకాసులదిమ్మ్తు, బంగారుపన్నె, రైజా, పనివిరము, మామూలు ధరించి పల్లకా సులకు మించియుండును. ఈదిమ్మ్తు, ఈపన్నె బంగారముగల ధరించి కాసులు రు 4-4-0 లకు అమ్ముచుండగా మాలక్ష్మీకాసులు రు రు 3-4-0 లకే కాసుబంగారము వేసి అమ్ముచున్నాము. మీరు బంగారం తెచ్చియిచ్చేయెడల నాణ్యపరచుకొని స్వదేశిలక్ష్మీకాసులను యంత్రములచే పోయుటవలన చేసియిచ్చెదము. నాలుగు పెన్నకాసులు కరిగించి 20 లక్ష్మీ కాసులు తయారుచేయుటకు 1కి 0-4-0 చొప్పున రు 5-0-0 లు. 20 లక్ష్మీకాసులు పైగా ఎన్నితయారుచేసినప్పటికి 1కి 0-3-0 చొప్పున తయారు చేయుదుము. మాదగ్గిరనున్న లక్ష్మీకాసులు కావలసిన వారు బిళ్ళలు చేయించి తెచ్చెయెడల 20 లక్ష్మీకాసులలోపువాటికి 1కి 0-3-0 చొ॥న, 20 లక్ష్మీకాసులు దాటినవాటికి 1కి 0-2-0 చొ॥న మజూరితీసుకొని బిళ్ళలు కాసులుచేసి యిచ్చెదము. బిళ్ళలు చేయుటకు కైజుకావలసినయెడల మావద్ద చిక్కును. వలయువారు—

అయ్యగారి బాపిరాజుగారు, ప్రొప్రయిటరు.
శ్రీవిద్యానిలయ ముద్రాక్షరశాల. ఇన్నీసుపేట, రాజమహేంద్రి.

---

విద్యానిలయ ముద్రాశాల.
రాజమహేంద్రవరము.

ఇందన్నివిధములైన యచ్చుపనులును తప్పులు లేకుండగను నీటుగను, చౌకగను చేయబడుచుండును. గ్రంథకర్తలు ప్రూఫులు చూచుకొననక్కరలేదు.

క్యాలికోబైండు, లెదరుబైండు, అట్టబైండు, పేపరుబైండు, మొదలగు బైండింగుపనులును, గిల్టుపనులును, మిగుల అందముగను తయారుచేయబడును.

మునసబుకోర్టులోను తాలూకాకచేరిలోను కూడ నుపయోగింపబడు సర్కారుకేసముల ఫారములు నీటిదరఖాస్తుఫారములు కూడ సరసమగు వెలకు మావద్ద దొరకును. వలయువారు,

మేనేజరు, విద్యానిలయ ముద్రాశాల,
రాజమహేంద్రవరము. (అని వ్రాయవలయును.)